
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 27, డిసెంబర్ 2025 | 16 పేజీలు






## నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి

వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్‌తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

జిల్లా ఎస్పీ,నరసింహా

2వ పేజీలో..




# అరిగోసలు.. ఇంకెన్నాళ్లు

2 లో..

పాడి రైతులకు తప్పని బిల్లుల తిప్పలు

గణనీయంగా పడిపోతున్న పాల సేకరణ

ఆర్థిక సంక్షోభంలో మదర్ డైరీ

కరువైన ప్రభుత్వ కనికరం

ప్రశ్నార్థకంగా మారిన పాడి రైతుల మనుగడ

విసిగి వేసారి ప్రైవేటు డైరీ ఆశ్రయిస్తున్న రైతులు

ప్రైవేటు వ్యక్తి చేతిలో మార్కెటింగ్

ఆస్తుల అమ్మకమే ఏకైక శరణ్యం

దయనీయ స్థితిలో కార్మికులు

ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి 100 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది తొలగింపు

బిల్లుల కోసం తిరగబడుతున్న పాడి రైతులు

రాజీనామా చేస్తున్న పాలకవర్గం సభ్యులు

పరిస్థితి చేయి దాటితే అధికార పక్షానికి ఎదురుగానున్న ప్రతిఘటన

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** పాడి రైతుల పాలిట మదర్ డైరీ ఒకప్పుడు ఆశాజ్యోతి. నేడు అదే సంస్థ రైతులను అరిగోసల బాట పట్టిస్తోంది. పాల సరఫరా చేసినా నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో పాడి రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొంది. బిల్లుల కోసం తిరగడం రైతులకు తప్పని పరిస్థితిగా మారింది. మదర్ డైరీ పరిధిలో 24 పాల శీతలీకరణ కేంద్రాలు ,435 సొసైటీలు కొనసాగుతున్నాయి .గత సంవత్సరం ఇదే సీజన్ లో పాడి రైతుల నుంచి లక్ష లీటర్ల పాలను సేకరిస్తే ప్రస్తుతం వాటి సంఖ్య 20 వేలలీటర్లకు పడిపోయింది. డైరీ నిర్వహణ ఆర్థిక సంక్షోభాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ఇటీవల సుమారుగా 100 మంది ఔట్సోర్సింగ్ సిబ్బందిని తొలగించారు. మదర్ డైరీ ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని 30 ఎకరాల భూములను అమ్మడమే తమ ముందున్న ఏకైక పరిష్కార మార్గం అని భావించిన పాలకవర్గ సభ్యులు తీర్మానం చేసినప్పటికీ కొంతమంది పాలకవర్గ సభ్యులు విభేదిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రస్తుతం భూముల అమ్మకాలపై న్యాయస్థానం స్టే విధించినట్లు తెలుస్తుంది. దీనికి అంతటికి ప్రధాన కారణం దుబార ఖర్చులు చేయడంతోపాటు పాడి రైతుల శ్రేయస్సును దృష్టి లో పెట్టుకొని మార్కెటింగ్ వ్యవస్థను బలవంతం చేయకుండా ప్రైవేటు వ్యక్తి చేతిలోనే బందిఖాన చేయడమేనని పాడి రైతులు దుమ్మెత్తి పోస్తున్నారు.




2 లో..

# విస్తరించనున్న సంఘాల సేవలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 22 పిఏసిఎస్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

ప్రభుత్వ ఆమోదమే తరువాయి

మంత్రి ఆదేశాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు

పిఏసిఎస్ లకు త్రిసభ్య కమిటీలు

విధి విధానాలు రూపొందించేలా కసరత్తు

ప్రభాతవార్త,
నడిగూడెం,(సూర్యాపేట)

గ్రామీణ ప్రాంత రైతులకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు అత్యుత్తమ సేవలను అందిస్తున్నాయి. సహకార సంఘాల్లో సభ్యత్వం తీసుకున్న రైతులకు ప్రభుత్వ పరంగా అందజేసే సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయి. ధాన్యం కొనుగోళ్లు, స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను పొందుతున్నారు. ఎరువులు, విత్తనాలను కూడా సహకార సంఘాల ద్వారా అందజేస్తున్నారు. రుణాలను తీసుకుంటున్న రైతులు వ్యవసాయపరంగా లబ్ధి పొందుతున్నారు. ఒక్కొక్క మండలంలో రెండు నుంచి మూడు వరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. రైతాంగానికి అందుబాటులో ఉండటంతో విస్తృతమైన సేవలు అందిస్తున్నాయి. తద్వారా రైతులు ప్రయోజనం పొందుతున్నారు. ఈ సంఘాలు సత్ఫలితాలు సాధిస్తుండటంతో ప్రభుత్వము మరో అడుగు ముందుకేసి సహకార సంఘాల సేవలను విస్తృతం చేసేందుకు గాను ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మరో 22 పిఏసిఎస్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి




2 లో..

# చెక్ పవర్‌తో పెరిగిన క్రేజ్

ఉపసర్పంచ్ పదవులకు లభించనున్న కీలక ప్రాధాన్యత

సర్పంచ్‌లకు తలనొప్పిగా మారిన జాయింట్ చెక్ పవర్

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీల్లో అధికార సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఒకప్పుడు సర్పంచ్ కేంద్రంగా సాగిన గ్రామ పాలన, ప్రస్తుతం సర్పంచ్,ఉపసర్పంచ్ సంయుక్త అధికార వ్యవస్థగా రూపాంతరం చెందుతోంది. ఈ మార్పుకు ప్రధాన కారణం జాయింట్ చెక్ పవర్ అమలు. ఈ విధానం వల్ల ఉపసర్పంచ్ పదవికి అనూహ్యామైన క్రేజ్ పెరిగి, అదే సమయంలో సర్పంచ్‌లకు కొత్త సవాళ్లను తెరపైకి తీసుకొచ్చింది.పంచాయతీ ఖాతాల నుంచి నిధులు విడుదల కావాలంటే సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ సంయుక్త సంతకం తప్పనిసరి కావడంతో, ఉపసర్పంచ్ పాత్ర కేవలం ప్రతీకాత్మకంగా కాకుండా నిర్ణయాత్మకంగా మారింది. అభివృద్ధి పనుల బిల్లులు, కాంట్రాక్టుల

## విస్తరించనున్న సంఘాల సేవలు

### (మొదటి పేజీ తరువాయి..)

తుమ్మల నాగేశ్వరరావు ఈ మధ్యకాలంలో వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో కొత్త పిఎసిఎస్ లకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించడంతో వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతము సూర్యాపేట జిల్లాలో 47 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉన్నాయి. అదనంగా మరో 8 సంఘాలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపారు. దర్శించర్ల, వెలిదండ, రామాపురం, గుడిబండ, తొగరాయి, గణపవరం, కూచిపూడి, త్రిపురవరం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు అవసరమని ప్రతిపాదించారు. నల్లగొండ జిల్లాలో ప్రస్తుతం 43 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉన్నాయి. అదనంగా మరో ఐదు సంఘాలు మంజూరు చేయాలని ప్రతిపాదించారు. మాడుగులపల్లి, గట్టుపల్, తిరుమలగిరి సాగర్, అడవిదేవులపల్లి, గుడిపల్లి గ్రామాలలో పిఎసిఎస్ లు ఏర్పాటు చేసే విధంగా అధికారులు ప్రతిపాదనలు పంపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రస్తుతము 21 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉన్నాయి. అదనంగా మరో 9 సంఘాలు మంజూరు చేయాలని కోరారు. కంచనపల్లి, ఎస్ లింగోటం, ఎల్లంకి, ముని పంపుల, మోటు కొండూరు, కూరెళ్ళ, వర్కట్పల్లి, జబ్లిక్ పల్లి, బట్టు గూడెం గ్రామాలలో పిఎసిఎస్ లు ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతము ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 111 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉండగా కొత్తగా 22 మంజూరు చేస్తే 133 కు చేరుతుంది. ప్రభుత్వ ఆమోదం పొందగానే మంజూరు చేసి ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సంఘాల సేవలు మరింత విస్తృతం కానున్నాయి. 2013 తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కొత్త సహకార సంఘాలు ఏర్పాటు చేయలేదు. 2019లో అప్పటి ప్రభుత్వము కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రయత్నించినప్పటికీ అమలకు నోచుకోలేదు. ఇది ఇలా ఉండగా సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించే యోచనలో ప్రభుత్వము లేదు. వ్యవసాయ మార్కెట్ కమిటీ తరహాలో సహకార సంఘాలకు కూడా నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్, డైరెక్టర్లను నియమించేలా ప్రభుత్వము ఆలోచిస్తుంది. ఈ విషయంపై పూర్తిస్థాయి స్పష్టత ఇవ్వకపోయి నాప్పటికీ నామినేటెడ్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వము సమాలోచనలు చేస్తుంది. పిఎసిఎస్ లకు త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేసేలా కసరత్తు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తరహాలో ఒక చైర్మన్, ఇరువురు సభ్యులతో నాన్ అఫీషియల్ పిఎసిఎస్ లో ఏర్పాటుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి విధి విధానాలను రూపొందించే పనిలో సహకార శాఖ అధికారులు ఉన్నారు. సహకార చట్టంలో ఉన్న నిబంధనలకు అనుగుణంగా ఎన్నికయ్యే పిఎసిఎస్ ల స్థానంలోనే రాష్ట్రవ్యాప్తంగా నాన్ అఫీషియల్ పిఎసిఎస్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. నూతన సంవత్సరములు అన్ని పీఏసీఎస్ లకు ఒక చైర్మన్, ఇద్దరు సభ్యులతో కూడిన త్రిసభ్య కమిటీలను ఏర్పాటుచేసి వారిలో నుండి డిసిసిబి, డీసీఎంఎస్, టెస్కాబ్, కమిటీలకు కూడా పాలకుల ఎంపిక జరిగేలా కసరత్తు చేస్తున్నారు. కొత్తగా చట్టాల్లో మార్పులు చేయకుండానే సహకార శాఖ చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం ఈ ఎంపిక పూర్తిచేసేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2017 నుండే ఈ విధానము కొనసాగుతున్నందున తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రవేశ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వము కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకోగానే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రస్తుతం ఉన్న 111 పిఎసిఎస్ లతోపాటు కొత్తగా ఏర్పాటు అయ్యే 22 పిఎసిఎస్ లకు త్రిసభ్య కమిటీలు నూతన సంవత్సరంలో ఏర్పాటు చేయనున్నారు. 2019లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. 2024 ఫిబ్రవరిలో పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత ఆరు నెలలకు ఒకసారి చొప్పున రెండు పర్యాయాలు సొసైటీల కాల పరిమితిని పెంచారు. ఈనెల 17న గ్రామపంచాయతీ సర్పంచుల ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. 18న ఎన్నికల కోడ్ ముగిసింది. డిసెంబర్ 19న రాష్ట్రంలోని 908 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలతో పాటు తొమ్మిది డిసిసిబి, 9 డిసిఎంఎస్ ల సొసైటీలను రద్దు చేస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గాల స్థానంలో పర్సన్ ఇన్చార్జి కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 20న పర్సన్ ఇన్చార్జిలను నియమించారు. పిఎసిఎస్లకు పర్సన్ ఇన్చార్జిగా సీఈఓ లను నియమించారు. పర్సన్ ఇన్చార్జులు అందరూ సంఘాలకు ఎన్నికలు జరిగేంత వరకు కొనసాగుతారని జీవో 597లో ప్రభుత్వము పేర్కొంది. నాన్ అఫీషియల్ పి ఎస్ సి ఎస్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ యోచన పై స్పష్టత రావాల్సి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నందున సహకార సంఘాలను కొనసాగిస్తారు. రైతులకు సంఘాల సేవలు అందుబాటులో ఉండడంతో పాటు విస్తృతపరచాల్సిన అవసరం ఉండడంతో ప్రభుత్వము తప్పనిసరిగా పాలకవర్గాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్నికలు నిర్వహించే విషయంలో ప్రభుత్వం అంత సుముఖంగా లేదు. త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేసేందుకు నాన్ అఫీషియల్ పిఎసిఎస్ ల ఏర్పాటుకు ప్రభుత్వము కార్యాచరణ రూపొందిస్తుంది. విధివిధానాలు రూపొందించే పనిలో సహకార శాఖ అధికారులు నిమగ్నమయ్యారు.



## నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి

**సూర్యాపేట, డిసెంబర్26, ప్రభాతవార్త:**

నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి, పోలీసు వారి సూచనలు పాటించాలి అని ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు తెలిపినారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని అన్నారు. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది, వేడుకలు జరుపుకునే వారు కుటుంభం తో కలిసి ఇంట్లోనే ఉత్సవాలు జరుపుకోవడం మంచిది. ప్రమాదకరంగా ఉత్సవాలు జరుపుకోవద్దు. పోలీసుల సూచనలు నిబంధనలు:డిశంబర్ 31 రాత్రి ఆర్గనైజ్డ్ గా ఏర్పాట్ల చేయడానికి పోలీసు అనుమతి లేదు,ఉత్సవం జరుపుకునే వారు ఇండ్లలో కుటుంబ సభ్యులతో జరుపుకోవడం మంచి అలవాటు,పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు,టపాసులు, డీజే లు నిషేధం,మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు,రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు,మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు,ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం నేరం, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా0,న్యూ ఇయర వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది,మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు,బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం,మైనర్లు వాహనాలు వాహనాలు ఇవ్వవద్దు,ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి,న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్ల ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నబర్స్ లు ఇవ్వవద్దు,అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి. అని తెలిపారు.

## చెక్ పవర్‌తో పెరిగిన క్రేజ్

### (మొదటి పేజీ తరువాయి..)

చెల్లింపులు, అత్యవసర ఖర్చుల అనుమతి వంటి అంశాల్లో ఉపసర్పంచ్ సంతకం లేకుండా పనులు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 1782 గ్రామపంచాయతీ స్థానాలకు గాను 1799 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు సజావుగా జరిగాయి. నల్గొండ జిల్లాలో మూడు గ్రామ పంచాయతీల మినహా మిగిలిన ఎనిమిది వందల అరవై ఆరు గ్రామాల్లో ఎన్నికలు జరిగాయి. అదే సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలకు, 4388 వార్డు స్థానాలకు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలకు, 3704 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి .ఈ గ్రామాల్లో సర్పంచులు, ఉప సర్పంచ్లు ఎన్నికై ఎన్నికల అధికారులచే ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు తీసుకొని ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించారు.

**ఎన్నికల వేళ పెరిగిన పోటీ...**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉపసర్పంచ్ పదవుల కోసం గట్టి పోటీ కనిపించింది. గతంలో సర్పంచ్ ఎన్నికలకే పరిమితమైన రాజకీయ చర్చలు, ఇప్పుడు ఉపసర్పంచ్ స్థానాలపైకి మళ్లాయి. కొన్ని గ్రామాల్లో ఉపసర్పంచ్ పదవుల కోసం ముందుగానే రాజకీయ ఒప్పందాలు, వర్గాల మధ్య లావాదేవీలు జరిగినట్లు సమాచారం.

**ఉపసర్పంచ్ పదవికి పెరిగిన విలువ..**

జాయింట్ చెక్ పవర్ వల్ల ఉపసర్పంచ్‌కు లభిస్తున్న అధికారాలు ఇవి:పంచాయతీ నిధుల వినియోగంపై ప్రత్యక్ష పర్యవేక్షణఅభివృద్ధి పనుల ప్రాధాన్యతలపై ప్రభావంసర్పంచ్ నిర్ణయాలపై నియంత్రగ్రామ రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదుగుదలఈ కారణాలతోనే ఉపసర్పంచ్ పదవిని గ్రామస్థాయిలో "రెండో సర్పంచ్"గా వ్యవహరిస్తున్న పరిస్థితి నెలకొంది.




**సర్పంచ్‌లకు పెరుగుతున్న అసంతృప్తి...**

మరోవైపు, ఈ వ్యవస్థ సర్పంచ్‌లకు తలనొప్పిగా మారిందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. తమకు వ్యతిరేకంగా ఉన్న ఉపసర్పంచ్‌లు చెక్ సంతకాన్ని అడ్డుపెట్టి అభివృద్ధి పనులను నిలిపేస్తున్నారని పలువురు సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు.దీంతో పనులు ఆలస్యమవడం, బిల్లులు పెండింగ్‌లో పడటం, ప్రజల అసంతృప్తి సర్పంచ్‌లపై పడటం వంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి.

**పాలనలో ప్రతిష్టంభన...**

గతంలో కొన్ని గ్రామాల్లో సర్పంచ్,ఉపసర్పంచ్ విభేదాలు తీవ్ర స్థాయికి చేరి, పంచాయతీ కార్యాలయాలు మూతపడే స్థితి ఏర్పడినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. సమస్యలను పరిష్కరించేందుకు మండల, జిల్లా అధికారులు జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది.

**ప్రభుత్వ లక్ష్యం, పారదర్శకత...**

ప్రభుత్వం జాయింట్ చెక్ పవర్ విధానాన్ని ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశం నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడమే. ఒకరి చేతిలో అధికారం కేంద్రీకృతం కాకుండా, ప్రజాధనం సక్రమంగా వినియోగం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొంటున్నారు అధికారులు.

**నిపుణుల అభిప్రాయం..**

గ్రామ పాలన నిపుణుల అభిప్రాయం ప్రకారం, జాయింట్ చెక్ పవర్ వ్యవస్థ సరైన సమన్వయం ఉంటే పాలనకు బలం.విభేదాలు ఉంటే అభివృద్ధికి అడ్డంకిఅవుతుందని చెబుతున్నారు. సర్పంచ్,ఉపసర్పంచ్ మధ్య బాధ్యతలపై స్పష్టత, కాలపరిమితిలో నిర్ణయాలు తీసుకునే నిబంధనలు అవసరమని సూచిస్తున్నారు.మొత్తానికి, జాయింట్ చెక్ పవర్ వల్ల ఉపసర్పంచ్ పదవికి అనూహ్య ప్రాధాన్యత లభించింది. అదే సమయంలో గ్రామ పాలనలో కొత్త రాజకీయ సంక్షోభాలకు బీజం పడింది. ఈ వ్యవస్థ గ్రామాభివృద్ధికి దోహదపడుతుందా? లేక రాజకీయ విభేదాలకు దారి తీస్తుందా? అన్నది రానున్న రోజుల్లో స్పష్టమవనుంది.

# మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

... ముచ్చర్ల యాదగిరి

**చింతపల్లి డిసెంబర్ 26 ప్రభాత వార్త :** మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శుక్రవారం మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ హాల్లో మైనారిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గానికి ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్, ఉప సర్పంచ్ రెహానా బేగం సిద్ధిక్ బాబ, వార్డు సభ్యులు వందనపు ఆంజ నేయులు, చెట్లపల్లి హరిప్రసాద్, గునుకుల నరేష్, జాఫర్, అబ్బాస్, సభ్యులకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్య క్రమానికి ముఖ్య అధితిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి హాజరై మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్



మాట్లాడుతూ చింతపల్లి గ్రామపంచాయతీని మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని, నిరంతరం ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ వంతమైన అమలు కోసం కట్టుబడి ఉంటానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి, అన్ని వర్గాల ప్రజలు నావెన్నంటే ఉండి మంచి మెజారిటీతో సర్పంచ్ గా నన్ను గెలిపించిన ప్రజల సహకారంతో అన్ని రంగాలలో మా పాలకవర్గంతో ముందుకు వెళతామని, స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జమే మజ్జిద్ కమిటీ అధ్యక్షులు సలీం పాషా, మాదారస వ్యవస్థపక అధ్యక్షులు గౌస్ మోహినూద్దీన్, ఖాజా మోహినూద్దీన్, నసిరుద్దీన్, రషీద్, ఇబ్రహీం, రియాజ్, యాసిన్ బాబా, నాసిర్, జహంగీర్, గోవింద్ రవి, పిఏసిఎస్ ఛైర్మన్ లింగం పల్లి వెంకటయ్య, రాధకృష్ణ, సదానందం, తదితరులు పాల్గొన్నారు...




## డిండి సర్పంచ్ రవీకి ఘన సన్మానం

డిండి, డిసెంబర్ 26, ప్రభాతవార్త,



డిండి మండల కేంద్రంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఇండిపెండెంట్ అభ్యర్థి నల్లగంతుల రవి సర్పంచ్ గా ఎన్నికైన విషయం విదితమే. ఈ సందర్భంగా శుక్రవారం డిసిసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ నల్లగంతుల రవి మాట్లాడుతూ నా యొక్క గుర్తింపు డిండి క్రికెట్ క్లబ్ నుంచి వచ్చిందని, పూర్వ అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి సభ్యులు ఎం.ఏ.కలీం, ఏంటి కృష్ణ, జయవర్ధన్, గడ్డమీది సాయి, కిట్టు, ప్రశాంత్, రవిశంకర్, రహమద్ ఖాద్రి, బాల్రాజ్, శోభన్, సాయి , వంశీ, శ్యామ్, అంజి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



డిండి, డిసెంబర్ 26, ప్రభాతవార్త,

భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ 101వ,ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రహమంతా పూర్, డిండి లో తూం బుచ్చిరెడ్డి సిపిఐ జెండాలను ఎగరవేశారు. మండలంలోని మిగతా గ్రామ శాఖల్లో మండల కార్యవర్గ సభ్యులు, శాఖ కార్యదర్శులు జండాలని ఎగరవేశారు. ఈ సందర్భంగా తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భారత దేశం లో 100 పూర్తి చేసుకున్న పార్టీ సిపిఐ అని అన్నారు. భారతదేశంలో 1925 డిసెంబరు 26న, ఆవిర్భవిం చిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రంకావాలని పిలుపు నిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని అన్నారు. కార్మిక, విద్యార్థి, రైతు, మహిళా, వ్యవసాయ కార్మిక, యువజన తదితర అనేక ప్రజా సంఘాలను నిర్మించి ఆయా వర్గాల సమస్యల పరిష్కారాల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించింది సిపిఐ అన్నారు. ఈ శతాబ్ద కాలంలో దేశ సమైక్యత కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు, ఎంతో మంది అమరవీరుల రక్తార్పరణతో ప్రజల కోసం పోరాటాలు నిర్వహించి ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు భాగాన నిలిచిన పార్టీ సిపిఐ మాత్రమే అని అన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నరహంతక నిజాంను గద్దె దించడానికి దొరల భూస్వాముల సంస్థానాదీశుల దౌర్జన్యాలు, దోపిడీ నుండి వెట్టిచాకిరి నుండి ప్రజలను విముక్తి చేయుటకై జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగాలతో మూడువేల గ్రామాలలో భూస్వా ముల, దొరల ఆగడాల నుండి ప్రజలకు విముక్తి కల్పించి, భూమి లేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల చరిత్ర పుటల్లో సువర్ణ అధ్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకచారి, సహాయ కార్యదర్శి బొలె శైలేష్, కార్యవర్గ సభ్యులు నాయకులు, నూనె వెంకటేశ్వర్లు, కేశవులు, సోమిడి శ్రీనయ్య, రహమంతాపూర్ సర్పంచ్ రాములమ్మ, నాయకులు సుందరమ్మ, వినయ్, గోవర్ధన్, శ్రీనయ్య, లింగమయ్య, సైదులు, గంగయ్య, శ్రీను, లక్ష్మారెడ్డి, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు కుమార్తెలతో వివాహిత అదృశ్యం

మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త



ఇద్దరు కుమార్తెలతో కలసి వివాహిత అదృశ్యం ఆయిన సంఘటన శుక్రవారం మిర్యాలగూడ వన్ టౌన్ పరిధిలో వెలుగు చూసింది. వన్ టౌన్ సీఐ నాగభూషణ రావ్ తెలిపిన వివరాల ప్రకారం.... రమావత్ తిరుపతి, దివ్య దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి పట్టణంలోని రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్నారు. దివ్య ఓ టిఫిన్ సెంటర్లో పని చేస్తుండగా, భర్త తిరుపతి ఆమెను అనుమానిస్తూ గొడవ పడ్డాడు. ఈ నెల 25న దివ్య తన ఇద్దరు పిల్లలు రక్షిత, మన్వితలను తీసుకొని ఇంటి నుంచి వెళ్లి పోయింది. బంధు మిత్రులను విచారించినా భార్య ఆచూకీ తెలియక పోవడంతో భర్త తిరుపతి వన్ టౌన్ పోలీసులకు పిర్యాదు చేశాడు. భర్త పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు సీఐ సెల్ నెం 8712670149 ఎస్సై బాణావత్ శ్రీనివాస్ 8712582083 నెంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

## పాండవుల గుడిని పరిశీలించిన సర్పంచ్

గరిడేపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన గరిడేపల్లి లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య శుక్రవారం ముదిరాజుల ఆరాధ్య దైవమైన పాండవుల గుడిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా, గ్రామస్తుల సహకారంతో ప్రతి పనిని ముందుకు తీసుకెళ్తామని ఆమె తెలిపారు. పాండవుల గుడి అభివృద్ధితో గ్రామానికి ఆధ్యాత్మిక శోభ మరింత పెరుగుతుందని ఆమె అన్నారు. త్వరలోనే పాండవుల గుడి ఆధునీకరణ పనులను చేపట్టి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ బండా నర్సిరెడ్డి, గుండు సైదులు, మేకపోతుల అఖిల్, కర్నే లక్ష్మీనారాయణ, బండ పుల్లారెడ్డి (ఆరోగ్య మిత్ర), నాగయ్య, అమరయ్య, వెంకన్న, సైదులు, దశరథ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పోరాటాలకు 100 సంవత్సరాలు

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** బ్రిటిష్, నైజాం పాలన కాలంలో ఆవిర్భవించి అనేక నిర్బంధాలను ఎదుర్కొని అణగారిన, కార్మిక కర్షక వర్గాల ప్రజల సమస్యలపై పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్య దర్శి గుండు వెంకటేశ్వర్లు లు అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ సిపిఐ పార్టీ కార్యాలయం లో సిపిఐ పార్టీ 100 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమం లో భాగం గా పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ అంటే రాజకీయ పార్టీ మాత్రమే కాదని సామ్యవాద సమ సమాజ ఆశ యం కలిగిన వ్యవస్థ అన్నారు. దోపిడీ లేని సమాజం కోసం నిరంతరం కృషి చేస్తూ కార్పొరేట్ శక్తుల నుండి పేద, బడుగు వ ర్గాల ప్రజల వైపు నిలబడుతుం దన్నారు విద్య వైద్యం ఉపాధి సామాన్యులకు అందుబాటులోకి తెచ్చేందుకు ఉద్యమిస్తుందన్నా రు. రాజ్యాంగం విలువలైన ప్రజా స్వామ్యం లౌకిక విధానాలను రక్షించేందుకు పోరాడుతుంద న్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి దొంత గాని సత్యనారాయణ, మామిడి వెంకయ్య, సోమగాని కృష్ణ, జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్ జడ వెంకన్న, జక్కుల రమేష్, చేన్నగాని సైదులు, యల్లావుల ఉమా తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆటల పోటీలు

హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 26 , ప్రభాతవార్త :



క్రిస్మస్ పండుగ సందర్భంగా మండలంలోని లింగగిరి గ్రామంలో ఆటల పోటీలు , ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా హాజరైన మేడి సునిత రమణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు యండి హాఫీజానిజాముద్దీన్ లు మాట్లాడుతూ క్రీడలతో యువతలో స్నేహ భావం పెరుగుతుందని అన్నారు . గ్రామాల్లోని చిన్నారులు ,మహిళలకు సృజనాత్మకత పెరుగుతుందని చెప్పారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, చల్లమల్ల రాఘవయ్య, మేడి రమణ ,ఉప సర్పంచ్ చల్లమల్ల సతీష్, మాజీ జెడ్పిటిసి సింగవరపు సైదులు, యరగాని నరసింహారావు, భిక్షం , మీసాల నరసింహారావు, నూక పొంగు సాయిబాబా, వార్డు సభ్యులు మేడి మెహబూబి, నూకపొంగు స్నేహ ,షేక్ అమీనా, చల్లమల్ల హేమలత తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

**ప్రజలంతా ఐక్యంగా ఉండాలి**
**వివాదాలకు తావిస్తే ఉపేక్షించేది లేదు**
**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య**



**మునగాల, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు గెలుపు ఓటములు సహజమని ఓడినంతమాత్రాన కృంగిపోవద్దని గెలవగానే పొంగిపోవద్దని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు. మునగాల మండలం నారాయణ గూడెం గ్రామంలో దళిత కాలనీ పై ఆధిపత్య వర్గాలు చేసిన దాడి పై ఆయన స్వయంగా విచారణ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గెలిచిన వారు ప్రపంచానికి పరిచయమైతే ఓటమిపాలైన వారికి అనుభవం వస్తుందని అన్నారు. రాజకీయరంగంలో జరుగుతున్న ఎన్నికల్లో గొప్ప గొప్ప నాయకులు ఓటమిపాలైన విషయాన్ని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ, ఎన్టీ రామారావు ఓటమిపాలై తిరిగి గెలుపొందిన విషయాన్ని గుర్తు చేస్తూ గ్రామస్థాయిలో కూడా గెలుపు ఓటములను సమానంగా తీసుకొని అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉండాలని వివాదాలకు తవిస్తే ఉపేక్షించేది లేదన్నారు. తాను కూడా సర్పంచిగా, ఎంపీటీసీగా, జెడ్పీటీసీగా పలుసార్లు గెలిచానని పలు సందర్భాల్లో ఓటమిపాలైనట్లు తెలిపారు. దాడి చేసిన వారి పై చట్టపరంగా చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కు సంబంధించి పలు అంశాలను ఆయన వివరించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని, ఘర్షణలను ప్రేరేపించి అశాంతికి కారణం కాకూడదన్నారు. గ్రామంలో అన్ని కులాలతో సామూహిక భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు శంకర్ రాంబాబు డిడి దయానందరాణి డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సిఐ రామకృష్ణారెడ్డి ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆర్ ఐ మంజుల జిపిఓ జానకి రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు ను జయ ప్రదం చేయాలి..



**.. కోదాడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యం లో డిసెంబర్ 28, 29 తేదీల్లో జనగామ లో నిర్వహించే విద్యా సదస్సును విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణ లో విద్యా సదస్సు గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగ, ఉపాధ్యాయ రంగ సమస్యలపై సదస్సు లో రాష్ట్ర నాయకత్వం చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారు. సదస్సు కు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ నర్సి రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ తో పాటు జనగాం జిల్లా ఉన్నత అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. విద్యా సదస్సు కు కోదాడ డివిజన్ లోని అన్ని మండలాల యూటీఎఫ్ కార్య కర్తలు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎన్ నాగేశ్వరావు, పి పాండు రంగా చారి, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు కే గోపయ్య, సక్రు, మైసయ్య, నక్క శ్రీనివాస్, ఏం బాబు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## రాజేష్ కుటుంబానికి అండగా ఎస్సీ ఎస్టీ కమిషన్...

**కోదాడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**



పట్టణంలోని కర్ల రాజేష్ కుటుంబాన్ని గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. రాజేష్ మృతికి దారితీసిన పరిస్థితులను ఆయన తల్లి లలితమ్మను అడిగి తెలుసుకున్నారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమెను ఓదార్చుతూ, న్యాయం జరిగే వరకు కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై వారం రోజుల్లోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించినట్లు తెలిపారు. బాధ్యులైన పోలీసు అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే సీఐని సస్పెండ్ చేశారని, మిగిలిన వారిపై కూడా విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రూ. 4,12,000 చెక్కును తల్లి లలితమ్మకు అందజేశామని మిగిలిన మొత్తాన్ని త్వరలోనే అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నివసించేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 70 సంవత్సరాల స్వాతంత్ర దేశంలో కూడా ఎస్సీ ఎస్టీ లపై దాడులు జరగడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేష్ మృతికి కారణమైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ పర్యటనలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వడ్డేపల్లి కోటేష్, కర్ల సుందర్ బాబు, గంధం పాండు, మరియు ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై ఉద్యమించాలి

**నడిగూడెం, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**

కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరు సాగించాలని సిఐటియు మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న అన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి కట్టు బానిసలుగా కార్మికులను మార్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించకుండా స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా తయారైందన్నారు. కార్మిక చట్టాలు కార్మిక వర్గానికి నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరు సాగించాలని అన్నారు.

## అందని రైతు భరోసా

**నడిగూడెం, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**

యాసంగి సీజన్ ప్రారంభమైనప్పటికీ నేటికీ రైతు భరోసా కింద పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయలేదని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఐదు ఎకరాలు ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయని పరిస్థితి నెలకొంది అన్నారు. రైతులు పెట్టుబడి పెట్టి యాసంగి వ్యవసాయ పనులు చేస్తున్న నేపథ్యంలో నేటికీ పెట్టుబడి సాయం అందించకపోవడం అన్యాయం అన్నారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసుకుని యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరం చేసినప్పటికీ రైతు భరోసా యాసంగి సీజన్లో అమలు చేయకపోవడం సరైనది కాదన్నారు. గ్రామాల్లో రైతులు యాసంగి నాట్లు వేస్తున్నారని, కొందరు రైతులు దుక్కులు దీన్ని నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమచేయాలని కోరారు.

## ల్యాబ్ టెక్నీషియన్లు కేటాయింపు

**నడిగూడెం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

:ప్రభుత్వ ఆసుపత్రులలో ల్యాబ్ టెక్నీషియన్ల కొరత ఉండడంతో రోగులకు ఇబ్బంది కలుగుతుంది. రక్త పరీక్షలు నిర్వహించేందుకు గ్రేడు 2 ల్యాబ్ టెక్నీషియన్లను జిల్లాకు 52 మందిని కేటాయించారు. త్వరలో వారికి నియామక పత్రాలు అందజేయనున్నారు. ఎంపికైన వారిని జోన్లవారీగా పోస్టులు కేటాయించారు. జిల్లాకు 52 మందిని కేటాయించడంతో ల్యాబ్ టెక్నీషియన్ల కొరత తీరుతుంది. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక ల్యాబ్ టెక్నీషియన్ ను పూర్తిస్థాయిలో కేటాయించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 52 మంది ల్యాబ్ టెక్నీషియన్లు జిల్లాకు కేటాయించగా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు 20 మంది ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి 14 మంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పదిమంది ఆఫీస్ కు ఒకరు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కు 8 మందిని కేటాయించారు. ఇప్పటికే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతిలో కొందరు పనిచేస్తున్నారు. వారితోపాటు శాశ్వత ప్రాతిపదికపై నియామకమైన ల్యాబ్ టెక్నీషియన్లను ఖాళీగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించడంతో ఇబ్బందులు తొలగనున్నాయి. వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ల్యాబ్ టెక్నీషియన్లు లేకపోవడంతో అనారోగ్యానికి గురైన వారు రక్త పరీక్షల నిమిత్తం సూర్యాపేట పట్టణానికి రావాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతము ల్యాబ్ టెక్నీషియన్ల కేటాయింపుతో ఇబ్బందులు తొలుగుతాయి.




## నూతన పాలకవర్గానికి ఘన సత్కారం



**చిలుకూరు, డిసెంబర్ 26, ప్రభాతవా**

చ్లిలుకూరు మండలంలోని రామచంద్ర నగర్ గ్రామ నూతన సర్పంచ్ పాయల నాగరాజు, ఉప సర్పంచ్ దొంగరి కృష్ణకుమారి సోమయ్య మరియు వార్డు సభ్యులను ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రమండలి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు నూతన పాలకవర్గాన్ని శాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానన్నారు ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రమండలి ఇచ్చిన సూచనల మేరకు గ్రామంలో ఆర్వో ఓటర్ ప్లాంటు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## జెర్రిపోతుల గూడెం వాసికి శాలివాహన మెరిట్

**చిలుకూరు, డిసెంబర్ 26, ప్రభాతవా**



హైదరాబాదులో 25వ తారీఖున జరిగిన శాలివాహన ఉద్యోగ సంక్షేమం సంగం ఆధ్వర్యంలో టెన్త్ క్లాసులో తెలంగాణ రాష్ట్రంలో కుమ్మరి కులంలో ఎక్కువ మార్కులు సాధించినందుకు మరియు ఇంగ్లీషులో హైయెస్ట్ మార్కులు సాధించినందుకు చిలుకూరు మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామానికి చెందిన రావులపెంట భవ్య కు మొదటి బహుమతి మరియు గోల్డ్ మెడల్ నగదు బహుమతి సాధించినందుకు భవ్యను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా భవ్య మాట్లాడుతూ శాలివాహన ఉద్యోగ సంఘానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భవ్య తండ్రి రావులపెంట రామారావును మిడ్స్ కాలేజ్ అధ్యాపక బృందం అభినందించారు.

## సమ సమాజ సాధనే సిపిఐ లక్ష్యం



**చిలుకూరు, డిసెంబర్ 26, ప్రభాతవా**

స్తమ సమాజ సాధన సిపిఐ లక్ష్యమని సిపిఐ సీనియర్ నాయకులు కస్తూరి సైదులు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని పాత చిలుకూరు సిపిఐ భవన్, కొత్త చిలుకూరు డిఎన్ భవన్ వద్ద ఎర్ర జెండా అరుణ పతాకాలు ఆయా కార్యదర్శులు ఎగురవేశారు. పేద ప్రజల జీవితాలలో వెలుగులు రావాలంటే భారతదేశంలో కూడా ఎర్రజెండా రాజ్యం రావడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శులు ఎస్. కె సాయిబెల్లి, చిలువేరు ఆంజనేయులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు చేపూరి కొండల్, సిపిఐ నాయకులు కొండ కోటయ్య, సిరాపురపు శ్రీనివాస్, బాల బోయిన రాంబాబు, మొక్క వీరబాబు, మల్లె పంగు సూరి, కట్టెకోల నాగేశ్వరరావు, పిలుట్ల కనకయ్య, మండవ అచ్చయ్య, కస్తూరి సత్యం, పుట్టపాక అంజయ్య, జిల్లా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధ వనములో ప్రముఖుల సందడి

నాగార్జునసాగర్, ప్రభాతవార్త డిసెంబర్, 26 :

నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని శుక్రవారం నాడు పలువురు ప్రముఖులు సందర్శించి సందడి చేశారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి దండపాణి సతీసమేతంగా నాగార్జునసాగర్ ని సందర్శించారు. విజయ విహార్ టూరిజం వసతి గృహానికి చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, సాగర్ ఎస్ ఐ ముత్తయ్య, నిడమనూరు కోర్టు ప్రోటోకాల్ సిబ్బంది మహేందర్ రెడ్డి, కాలిక్ లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనాన్ని సందర్శించారు. శుక్రవారం నాగార్జునసాగర్ ని సందర్శించిన





వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రైల్వే కోర్టు న్యాయమూర్తి రమాదేవి, నల్గొండ జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్ కుమార్లు కుటుంబ సమేతంగా సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ చారిత్రక వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. అనంతరం వీరు మహాస్తూపంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించారు. సమావేశం మందిరంలోని బుద్ధవనం కు సంబంధించిన లగు చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధవనం సందర్శన మధురానుభూతిని కలిగించిందని అభిప్రాయపడ్డారు.

## కొనసాగుతున్న అష్టాక్షరీ సహిత సుదర్శన నరసింహ హోమం



హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 26:

హాలియా మున్సిపాలిటీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 17 వ తేదీ నుంచి జనవరి 12వ తేదీ వరకు 27 రోజులపాటు నిర్వహించు అష్టాక్షరి సుదర్శన లక్ష్మీనరసింహ నిత్య హోమం కొనసాగుతుంది. శుక్రవారం పది రోజులు పూర్తి అయిన సందర్భంగా ఆల యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్య లో పాల్గొన్నారు. ఉదయం సేవాకాలం, తీర్థప్రసాద్ గోష్టి, మూలమంత్ర హోమం తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా భక్తులు అరుణ, చంద్రకళ, లావణ్య, సుమలత, శోభా, గార్లపాడు శేఖర్, సాయి, చందు, వరలక్ష్మి పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న సర్పంచ్ రామతారక రాఘవరెడ్డి



అనంతగిరి డిసెంబర్ 26 ప్రభాత వార్త:

ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం గెలిచిన వెంటనే వీధిలైట్లు వేస్తానని చెప్పిన నూతన సర్పంచ్ లింగా రామతారక రాఘవరెడ్డి తన కార్యాచరణను ప్రారంభించారు. మండలంలోని మొగలాయికోట గ్రామ పంచాయతీలో నూతన సర్పంచ్ లింగా రామ తారక రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వీధిలైట్లను స్వయంగా నిర్మించి వెలిగించి గ్రామ ప్రజలకు చూపించారు. రోడ్డు నుండి గ్రామం రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లను, చెత్త చెదారం, డ్రైనేజీ పనులను చేపట్టించి ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. స్థానికులు ఇబ్బందులకు కారణమవుతున్న పనులపై చర్యలు తీసుకోవడం గ్రామ అభివృద్ధిపై తన నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకొస్తున్న సర్పంచ్ లింగ రామ తారక్ రాఘవరెడ్డికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ సర్పంచ్ పదవి చేపట్టక ముందే పనులు మొదలుపెట్టడం అభినందనీయం. ఇలాగే గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. సర్పంచ్ లింగ రామతారక రాఘవరెడ్డి మాట్లాడుతూ తనను గెలిపించినందుకు పేరుపేరునా గ్రామ ప్రజలకు పదేపదే ధన్యవాదాలు తెలుపుతూ ఇచ్చిన హామీలను వరుస క్రమంలో అమలుపరుస్తానని ఎక్కడ వెనక్కి తగ్గేదే లేదని అన్నారు. తన చేతనైన మేరకు వచ్చిన నిధులతో ఎక్కువ అభివృద్ధి సాగే విధంగా కార్యాచరణను రూపొందిస్తున్నానని గ్రామంలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## భీనా నాయక్ ను పరామర్శించిన చంద్రశేఖర్ రెడ్డి

పెద్దవూర డిసెంబర్ 26 ప్రభాతవార



పిఎసిఎస్ డైరెక్టర్ రమావత్ చీనానాయక్ తండ్రి రమావతి గ ర్య మృతి చెందిన విషయం తెలుసుకున్న హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి చీనా నాయక్ తండ్రి రమావత్ గ ర్య మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చీనా నాయక్ ను పరామర్శించి మనోధైర్యం నింపారు. పరామర్శించిన వారిలో నల్ల హనుమంత రెడ్డి, కార్యకర్తల తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ ను సన్మానించిన చిన్ననాటి స్నేహితులు



హాలియా ప్రభాతవార్త డిసెంబర్ 26

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా ఘన విజయం సాధించి ఎన్నికైన అలుగుల బ్రహ్మానంద రెడ్డి ని తన చిన్ననాటి స్నేహితులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన అలుగుల బ్రహ్మానంద రెడ్డి ని 198990 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన చిన్ననాటి స్నేహితులు కొత్తపల్లిలో ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామాన్ని నియోజకవర్గంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని చెప్పారు. జీవితంలో ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని మిత్రులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాసు లు, షేక్ జలీల్, చవ్వాకుల రాజు, వర్కాల శేఖర్ రెడ్డి, నల్లగొండ శ్రీనివాసులు, యాద సత్యనారాయణ, ఆవుల శ్రీనయ్య, సైదయ్య, షేక్ హాజీ బాబా, తరి సైదులు, పొల శ్రీనివాసులు, మద్దోజు బ్రహ్మాచారి, బి. సైదులు పాల్గొన్నారు.

## అండాళ్ అమ్మవారికి ఉంజల్ సేవోత్సవం.

.యాదగిరిగుట్ట, డిసెంబర్ 26, ప్రభాతవార్త:



యాదగిరి లక్ష్మి నర్సింహ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు. రోజు ఆదాయం లో భాగంగా శుక్రవారం స్వామి వారి కి 35 లక్షల, 20వేల, 538రూపాయిలు వచ్చినట్టు దేవస్థానం అధికారులు తెలిపారు.

## నాగార్జున సాగర్ వార్త

## పాండురంగారెడ్డిని సన్మానించిన గ్రామస్తులు



పెద్దవూర డిసెంబర్ 26 ప్రభాత వార్త

పెద్దవూర మండల కేంద్రము పరిధిలోని ఈదులగూడెంకు చెందిన గ్రామస్తులు కర్నాటి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. తదనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన వారిని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న అభినందించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, కర్నాటి వినోద్ రెడ్డి, బద్రి మొగలయ్య, రామలింగయ్య, పబ్బు పెద్ద లింగయ్య, పబ్బు వెంకటయ్య, లింగాల భిక్షమయ్య, లింగాల వెంకన్న, అప్రోజు రామలింగయ్య, విడియాల కిరణ్, చింతకల అంజయ్య, పబ్బు కోటేష్, లింగాల చంటి, సాలయ్య, బక్కలయ్య లింగాల, బీఆర్ఎస్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్ ఈదులగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోగాల బారీ నుండి జీవాలను రక్షించుకోవాలి.

త్రిపురారం, డిసెంబర్ 26. ప్రభాతవార్త:



పశు సంపదలో భాగమైన జీవాలను రోగాల బారిన పడకుండా రక్షించుకోవాలని నిడమనూరు పశువర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దుగ్గేపల్లి, బెజ్జికల్ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు మేకల వెంకట్, ఉబ్బపల్లి సతీష్ లతో కలిసి3,574 జీవాలకు నట్టల నివారణ మందులను తాపించారు. జీవాలకు వచ్చే వ్యాధుల నివారణకు ముందస్తుగా నట్టాల నివారణ మందులను జీవాలను ఆశించే అంతర్పరామ జీవులను నశింప చేయడంతో పాటు గొర్రెల బరువు తోపాటు మాం స ఉత్పత్తి పెరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ చందూరి నాగేంద్ర, సంకల మద్ది శశికళ, లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ ఎండి అ సీం హుస్సేన్, రామ్ కోటి, సిబ్బంది గోలి కృష్ణ, పశుమిత్ర రేణుక తదితరులున్నారు.

## దీర్ఘకాలిక విద్యుత్ సమస్య పరిష్కారం...

త్రిపురారం, డిసెంబర్ 26. ప్రభాతవార్త:.

ప్రజలకు అందుబాట్లో ఉంటూ ప్రజా సేవే లక్ష్యం గా గ్రామంలో దీర్ఘ కాలిక సమస్య ల పరిష్కారం కొరకు నడుం బిగించారు సర్పంచ్ జ్యోతి కాంతారావు. లోక్యా తండా గ్రామం లో గ్రామ విద్యుత్, వీధి దీపాల కొరకు ఏర్పాటు చేసిన సింగిల్ ఫేజ్ విద్యుత్ నియంత్రికల కు నేరుగా ఆన్ ఆఫ్ లేకపోవడం తో విద్యుత్ సరఫరా లో తరచూ ఎల్పీలు తీసుకోవడం, తీసుకున్న ఫలితం లేకపోవడంతో సమస్యను గుర్తించిన స్థానిక సర్పంచు నేనావత్ జ్యోతి కాంతారావు సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్ల డంతో వారి సహకారంతో ఆన్ ఆఫ్ స్విచ్ ల ఏర్పాటు తదితర వైర్లు విద్యుత్ సామాగ్రి కొరకు తాను సొంతంగా నిధులు ఖర్చు చేసి శుక్రవారం దీర్ఘకాలిక విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సమస్య పరిష్కారం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి సర్పంచ్ ని అభినందించారు. ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నుకున్న గ్రామస్తుల రుణం తీర్చు కునేందుకు ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం కొరకు పనిచేస్తానని సర్పంచ్ నేనావత్ జ్యోతి కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ అశోక్, రమేష్ తదితరులున్నారు.

# ...హన్మంతు స్వస్థలం పుల్లెంల గ్రామంలో విషాదచాయాలు...

**చండూరు, 26డిసెంబర్, ప్రభాతవార్త:**

ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణేశ్ ఉయికే మృతిచెందారు. ఆయన స్వస్థలం నల్లగొండజిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామం. నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామంలో పాక చంద్రయ్య పాపమ్మకు ఆరుగురు సంతానంలో మొదటి సంతానం పాక



హనుమంతు అలియాస్ గణేష్ 1961 లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చెల్లెల్లు, ఇద్దరు తమ్ముళ్ల. మొత్తం ఆరుగురు సంతానం. ఈయన పదవ తరగతివరకు చండూరులో, ఇంటర్, డిగ్రీ నల్గొండలో విద్యనభసిస్తూ, ఆర్ఎస్‌యుగా రాడికల్ యూనియన్‌లో ప్రెసిడెంట్ గా చేస్తూ 45 సంవత్స రాలక్రితం ఏచూరి శ్రీనివాస్ ఆర్ఎస్ఎస్, ఏబివిపి, బిజెపివాళ్లతో గొడవలు వచ్చి అతని మర్డర్లో కీలకపాత్ర వహించి అజ్ఞాతంలో నక్సల్స్ తో వెళ్లిపోయాడు. అప్పటినుండి ఇప్పటివరకు ఇంటికిగాని ఈ పరిసర ప్రాంతాలల్లో ఎవరికి కనిపించిలేదని అన్నారు. అతని తల్లిదండ్రులు చనిపోయినప్పుడు కూడా గ్రామానికి రాలేదని గ్రామస్తులు తెలిపారు.

# పాక హనుమంతు మృతి మావోయిస్టు ఉద్యమానికి ఎదురుదెబ్బా..?

**నల్లగొండ మట్టిలో పుట్టిన ఉద్యమనేత**
**...నాలుగు దశాబ్దాల అజ్ఞాత జీవితం**
**...మావోయిస్టు పార్టీలో కీలక వ్యూహకర్త**
**...అటవీ ప్రాంతాల్లో క్యాడర్ నిర్మాణం**
**... కేంద్ర కమిటీ సభ్యుడిగా బాధ్యతలు**
**...భద్రతా దళాల ఇంటెలిజెన్స్ విజయం**
**...గుమ్మా అటవీ ఎన్‌కౌంటర్ ఉద్యమానికి ఎదురుదెబ్బా....? కొనసాగింపా...? .**
**....ఆయుధ పోరాటం వర్సెస్ ప్రజాసమస్యలు**
**..... మావోయిస్టు ఉద్యమ భవిష్యత్తుపై ప్రశ్నలు**

**చండూరు రూరల్, 26డిసెంబర్, ప్రభాతవార్త:**

మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు (గణేష్ ఊకే) ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడం దేశవ్యాప్తంగా భద్రతా వర్గాలు, రాజకీయ విశ్లేషకుల్లో చర్చకు దారితీసింది. నల్లగొండజిల్లా మట్టిలో పుట్టి, నాలుగు దశాబ్దాల పాటు అజ్ఞాత జీవితాన్ని గడిపిన హనుమంతు ప్రయాణం మావోయిస్టు ఉద్యమంలోని ఒక కీలక అధ్యాయానికి ముగింపు పలికినట్టుగా భావిస్తున్నారు. యువకుడిగాఉన్న దశలోనే సామాజిక అసమానతలు, భూసమస్యలపై ఆకర్షితుడై నక్సలైట్ ఉద్యమంలోకి అడుగుపెట్టిన పాక హనుమంతు, కాలక్రమేణా మావోయిస్టుపార్టీలో కీలకనేతగా ఎదిగారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా ప్రాంతాల్లో పార్టీక్యాడర్ నిర్మాణం, అటవీ ప్రాంతాల్లో శిక్షణ శిబిరాల నిర్వహణలో ఆయన పాత్ర కీలకమని భద్రతా వర్గాలు అంచనా వేస్తున్నాయి. వ్యూహకర్తగా గుర్తింపు. హనుమంతు కేవలం ఆయుధపోరాటానికే పరిమితమైన నాయకుడు కాదని, వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునే నేతగా పేరొందారని విశ్లేషకులు చెబుతున్నారు. పార్టీ అంతర్గత వ్యవస్థను బలోపేతం చేయడం, యువక్యాడర్‌ను సిద్ధాంతపరంగా ప్రభావితం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ఎన్‌కౌంటర్ ప్రభావం ఒడిశా కాందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ మావోయిస్టు ఉద్యమానికి ఒక పెద్ద ఎదురుదెబ్బగా భద్రతా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అనుభవజ్ఞుడైన నేతను కోల్పోవడంవల్ల పార్టీ నిర్ణయాత్మక సామర్థ్యం కొంతమేర దెబ్బతినే అవకాశం ఉందని అంచనా. అయితే, మావోయిస్టు ఉద్యమం వ్యక్తులపై ఆధారపడే ఉద్యమం కాదని, వ్యవస్థాత్మకంగా కొనసాగుతుందనే వాదనకూడా వినిపిస్తోంది. గతంలో పలువురు అగ్రనేతలను కోల్పోయినా ఉద్యమం పూర్తిగా క్షీ ణించలేదన్నది చరిత్ర చెబుతోంది. భద్రతా వర్గాల వ్యూహ విజయం, పాక హనుమంతు మృతి భద్రతా దళాల ఇంటెలిజెన్స్ వ్యవస్థ బలోపేతానికి నిదర్శనంగా



భావిస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై కచ్చితమైన సమాచారం సేకరించడం, సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ ఫలితమే ఈ ఎన్‌కౌంటర్‌గా అధికారులు పేర్కొంటున్నారు. ముందున్న సవాళ్లు హనుమంతు మృతి తర్వాత మావోయిస్టుపార్టీ నాయకత్వంలో ఖాళీ ఏర్పడే అవకాశముంది. అయితే ఆ ఖాళీని కొత్త నాయకత్వం భర్తీ చేస్తుందా? లేక ఉద్యమం మరింత బలహీన పడుతుందా? అన్న ప్రశ్నలు ముందుకొస్తున్నాయి. మరోవైపు, అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి, గిరిజనుల సమస్యల పరిష్కారం లేకుండా కేవలం భద్రతా చర్యలతోనే సమస్యకు ముగింపు సాధ్యమా? అన్న చర్చ కూడా మళ్లీ తెరపైకి వచ్చింది. పాక హనుమంతు మృతి ఒక వ్యక్తి జీవితం ముగిసిన సంఘటన మాత్రమే కాదు, మావోయిస్టు ఉద్యమం గతం, వర్తమానం, భవిష్యత్తుపై చర్చకు దారితీసిన ఘటన. ఆయుధ పోరాటానికి ప్రత్యామ్నాయంగా అభివృద్ధి, సంభాషణ మార్గాలు ఎంతవరకు ఫలిస్తాయన్నది

# సమ సమాజ స్థాపన కోసం సిపిఐ పోరాటం

**కొండమల్లేపల్లి, 26డిసెంబర్, ప్రభాతవార్త:**

దేశంలో సామ్రాజవాద, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా, దోపిడిలేని సమ సమాజ స్థాపన కోసం సిపిఐ పోరాడుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొండమల్లేపల్లిలో ఎర్రజెండాను దేవేందర్‌రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ కాన్పూర్‌లో డిసెంబర్ 26,1925లో ఆవిర్భవించి రైతు, కార్మిక, విద్యార్థి, యువకుల, మహిళా హక్కుల కోసం రాజీలేని, అలుపెరుగని పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. 100 సంవత్సరాల కాలంలో ఎన్నో పోరాటాలు, ఎన్నెన్నో త్యాగాలు, ఎంతోమంది అమరుల రక్తతర్పణంతో ఎన్నో విజయాలు సాధించి భారతదేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నదని పేర్కొన్నారు. సిపిఐ 100ఏండ్లు ముగింపు బహిరంగ సభ ఖమ్మం జిల్లాలో జనవరి 18వ తేదీన లక్షలాది మందితో జరిగితుందని ఈసభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎలాంటి పోరాటచరిత్రలేని బిజెపి నేడు కేంద్రంలో అధికారంలో ఉండి ప్రజాస్వామ్యని కూని చేస్తూ పౌర హక్కులను కాలరాస్తూ దేశంలో అశాంతికి గురిచేస్తున్నారని ఆరోపించారు. సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ జనవరి 18న సిపిఐ వంద సంవత్సరాలు ముగింపు సందర్భంగా ఖమ్మంలో జరిగే బహిరంగసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను



సత్వరమే పూర్తి చేయాలని కోరారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తక్షణమే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర రెడ్డి, పట్టణ కార్యదర్శి సొమ్లా నాయక్, కళ్ళు చరణ్ రెడ్డి, శ్రీనివాస్, శంకర్, సొవ్లా పెద్ది రాజు, లింగయ్య, వాదీ రాం నందు, జవహర్‌లాల్, రవి, వెంకటేశ్వర్లు, రాజుబాబ తదితరులు ఉన్నారు.

# పంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం

**మర్రిగూడ, డిసెంబర్ 26:ప్రభాతవా**

మర్రిగూడ మండల పరిధిలోని సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. యూనియన్ మండల అధ్యక్షుడు రామావత్ రాజు నాయక్ అధ్యక్షతన జరిగింది. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి ఉద్యోగ భద్రతను నిర్ధారించాలని కోరారు. ప్రతి సంవత్సరం రెండు జతల బట్టలు, సబ్బులు, టవల్స్, చెప్పులు అందించాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు నక్క నరసింహ, పెరుమండ్ల మంజుల, ఒంపు ముత్తమ్మ, ఊరు పక్క లింగయ్య, ఎడ్ల నరసింహ, ఎడ్ల ఈశ్వరమ్మ, ఊరు పక్క వెంకటయ్య, మాడుగుల శీను, జిల్లా అమృత తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

# అయ్యప్పస్వామి 34వ మండల మహా పడిపూజ





**చండూరు, 26డిసెంబర్, ప్రభాతవార్త:**

చండూరులోగల శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో 34వ మండల మహా పడిపూజ శుక్రవారం అత్యంత ఘనంగా, వైభవంగా అయ్యప్ప స్వాములు నిర్వహించారు. పడి దాత గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, అయ్యప్ప దేవాలయ నిర్మాణకమిటీ అధ్యక్షులు డా. కోడి శ్రీనివాసులు పంచామృతం దాతలు ఉమ్మడి యాదగిరి నడికుడ సైదాచారి, అలంకరణ దాతలు దోటి వెంకటేశం గురుస్వామి, అనంత చంద్రశేఖర్ గౌడ్, భజన బృందాన్ని ఏర్పాటు చేసిన కారింగు రామ్మూర్తి, స్టేజి దాత దోటి శ్రీను, అన్న వితరణ దాతలు గంగిశెట్టి మారయ్య కుమారులు, ఆలయ అర్చకులు చెరువెల్లి హరికిషన్ శర్మ, చెరువెల్లి ప్రవీణ్ శర్మ, చేరువెల్లి అజయ్ శర్మల ఆధ్వర్యంలో హరిహర పుత్ర అయ్యప్పస్వామి పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్ట అంజయ్య, బొమ్మరబోయిన వెంకటేశం, రామస్వామి వెంకటేశ్వర్లు, ఐతరాజు మల్లేష్, పన్నాల లింగయ్య, సరికొండ వెంకన్న, మోగుదాల దశరథ, నల్ల సత్యనారాయణ, దోటి సాయి మనిష్, నక్కపోతు రాజు, నీల యాదగిరి, నక్కపోతు సురేష్ పందుల రామకృష్ణ ,గడ్డం శేఖర్, కట్ట సందీప్, ఆడేపోజు ఆంజనేయులు. బేత వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చండూరు, 26డిసెంబర్, ప్రభాతవార్త:**



సిపిఐ101 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చండూరు ఘనంగా నిర్వహించారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య మాట్లాడుతూ ఎర్ర జెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సిపిఐ 100 వసంతాలు చేసుకొని 101 వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా శుక్రవారం మున్సిపాలిటీలోని సిపిఐ కార్యాలయం మాధవ నరసింహ భవనంవద్ద, గుండ్రపల్లి రోడ్డు లోని అమరజీవి మందడి నరసింహారెడ్డి స్తూపంవద్ద ఏర్పాటుచేసిన పార్టీ అరుణ పతాకాలను రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండలపార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు బరిగల వెంకటేష్, దోటి వెంకన్న, సిహెచ్ ఉషయ్య, జెల్లా శ్రీను, గంటా రమేష్, ఇరిగి సంజీవ, శివర్ల లింగస్వామి, పల్లె నరసింహ, అందిర్కా పరమేష్, జోగు రమేష్, పరమేశ, ముత్తయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పడిపూజా కార్యక్రమం

**చండూరు,, 26డిసెంబర్, ప్రభాతవార్త:**





చండూరు మున్సిపాలిటీలో గల అయ్యప్ప దేవస్థానంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ మాజీ చైర్మన్, మాజీ ఎంపిపి తోకల చంద్రకళ వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగాఅయ్యప్ప దేవస్థానం నిర్మాణ అభివృద్ధికి తనవంతు సహాయంగా రూ. 2,01,116 విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కట్ట అంజయ్య, బొమ్మరబోయిన వెంకటేశం, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, రామస్వామి, వెంకన్న, కోడి గిరి బాబు , దోటి వెంకటేశం స్వామి, ఐతరాజు మలేష్‌స్వామి, అధికసంఖ్యలో స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో సిపిఐ శత వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 26

సిపిఐ శత వార్షికోత్సవ జాతీయ బహిరంగ సభను జనవరి 18న ఖమ్మం పట్టణంలో జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నార్కట్పల్లిలో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరంలో వీరోచితమైన పాత్ర వహించారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది బలిదానం చేసిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ము కాయడాన్ని తీవ్రంగా నిరసించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధుల్లో కోత విధించి పేదలకు అన్యాయం చేశాడాని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు



కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏం డి అక్బర్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జిల్లా సత్యం, ఎస్కే షరీఫ్, సిపిఐ మండల నాయకులు సంగిశెట్టి శ్రీనివాస్, ఆలకుంట్ల నరసింహ, బాసాని శంకర్, బోడ మల్లేష్, ఉప్పల సైదులు, శ్రీపతి స్వామి, ఎస్.కె నజీర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలి

– సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు బొడిగె సైదులు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఖమ్మం వేదికగా జనవరి 18న నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రతి కార్యకర్త తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ బొడిగె సైదులు పిలుపునిచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో శుక్రవారం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీపీఐ వందేళ్ల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించిందన్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో దేశానికి సంపూర్ణ స్వాతంత్రం సాధించాలనే లక్ష్యంతో ప్రజలను చైతన్యం చేస్తూ ముందుండి పోరాడిందని తెలిపారు. అదే విధంగా తెలంగాణ సాయుధ పోరాటం నడిపి




రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర సీపీఐ పార్టీదని గుర్తు చేశారు. అంతకుముందు పార్టీ గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం జెండా పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు జిల్లా లక్ష్మయ్య, బొడిగె బక్కశెట్టి, బొబ్బల శంకర్ రెడ్డి, పార్టీ గ్రామశాఖ సహాయ కార్యదర్శి సీమ అంజయ్య, నాయకులు పానుగుళ్ల శివ, జిల్లా లింగస్వామి, సీమ లింగస్వామి, బుస్సు అంజయ్య, సర్గాల అశోక్, కాసర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 26


ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యుల విజయం సందర్భంగా, నేడు నకిరేకల్ పట్టణం ఇందిరాగాంధీ విగ్రహం నుండి శ్రీనివాస ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించబడుచున్నది. అనంతరం, నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు మరియు అభ్యర్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా జరగనున్నది అని నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



బత్తుల ఉషయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ సభ్యుల అభ్యర్థులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పత్రిక విలేకరులు మరియు మీడియా మిత్రులు అందరూ సమయానికి తప్పనిసరిగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన నాయకులు

చిట్యాల, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని తొమ్మిది వ వార్డు కు చెందిన గ్రామపంచాయతీ మాజీ కార్మికుడు మెండే హనుమంతు అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. హనుమంతు మృతదేహం పై పూలమాలలు అర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపాలిటీలోని ఐదవ వార్డుకు చెందిన అమాలి సంఘం నాయకుడు కొండారపు గంగులు రోడ్డు ప్రమాదంలో మరణించడం సభ్యుడు నగేష్ గంగులు మృతదేహంపై పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మెట్టు నరసింహ, పరమేష్, పాలమాకుల అర్జున్, ఏళ్ల మారయ్య, బండారు శంకరయ్య, కడగంచి నరసింహ, బలరాం తదితరులు ఉన్నారు.

# డంపింగ్ యార్డ్ తొలగించాలని ఏం ఎల్ ఏ కు వినతి

చిట్యాల, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మున్సిపాలిటీ లోని ఒకటో వార్డు శివునేని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను తొలగించాలని కోరుతూ గ్రామంలో అఖిలపక్ష నాయకులు సంతకాలను సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బిజెపి రాష్ట్ర నాయకుడు రుద్రవరం లింగస్వామి, పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, సిపిఎం కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, రుద్రవరం సునీల్, రుద్రవరం దశరథ, కన్నెబోయిన శ్రీధర్, గోకుల నరేందర్ రెడ్డి, పాలమాకుల అర్జున్, రుద్రవరం శ్రీకాంత్, రుద్రవరం మధు తదితరులు ఉన్నారు.




# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

చిట్యాల రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు పులిపాటి శ్రీరాములు ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం బీజేపీ జిల్లా నాయకులు కాసోజు శంకరాచారి పార్టీ శ్రేణులతో కలిసి మృతుడి నివాసానికి వెళ్లి శ్రీరాములు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దైవ రవీందర్

చిట్యాల, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన పత్రికా విలేఖరి మెండె వెంకన్న తండ్రి మెండే హనుమంతు అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు.

# శబరిమల యాత్ర విజయవంతం కావాలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 26** నియమనిష్ఠలతో మండల దీక్ష పూర్తి చేసిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకుని చేసే శబరిమల యాత్ర విజయవంతం కావాలని, అయ్యప్ప కరుణాకటాక్షాలు వారికి వారి కుటుంబాలకు, తద్వారా గ్రామానికి కలగాలని చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య కోరుకున్నారు. గురువారం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమములో పాల్గొని ఇరుముడి పూజా కార్యక్రమాలు చేశారు. ఆయన వెంట జిల్లా నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, వార్డు సభ్యులు, కుకుట్ల శ్రీకాంత్, నవటెపాక శిరీష (శివ), యువజన నాయకులు, కట్ట సాయి, వనం సతీష్, కట్ట శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ జిల్లా కార్యాలయంలో దాడి ఘటనపై నల్లగొండలో భారీ నిరసన

యాదవులపై దాడి చేస్తే సహించేది లేదు

మేకల రాములు యాదవ్ హెచ్చరిక

నాగం వర్షిత్ రెడ్డిని జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించి, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

యాదవ, బీసీ సంఘాల డిమాండ్



**నల్గొండ టౌన్ డిసెంబర్ 26, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నల్గొండ పార్లమెంట్ కో-కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ పై గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో నాగం వర్షిత్ రెడ్డి మరియు అతని అనుచరులు దాడి చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, శుక్రవారం ఉదయం నల్లగొండ పట్టణ కేంద్రంలోని గడియారం సెంటర్‌లో యాదవ సంఘం, బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదవ కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.యాదవులపై దాడులు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. వెంటనే బీజేపీ అధిష్ఠానం స్పందించి నాగం వర్షిత్ రెడ్డిని జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించడంతో పాటు, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ మాట్లాడుతూ.. నాగం వర్షిత్ రెడ్డి పిల్లి రామరాజు యాదవ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసనలో భాగంగా నాగం వర్షిత్ రెడ్డికి వ్యతిరేకంగా తీవ్ర నినాదాలు చేశారు. అనంతరం ఆయనకు సంబంధించిన ఫ్లెక్సీలను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుల మిర్యాల యాదగిరి, అల్లి వేణు యాదవ్, యాదవ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు బొమ్మ నాగార్జున, నల్ల మధు గౌడ్, బకరం వెంకన్న గట్టిగొర్ల సత్యనారాయణ యాదవ్, గుండబోయిన సురేష్ యాదవ్, కుంటి గొర్ల లింగయ్య యాదవ్, నరేష్ గౌడ్, లక్ష్మి, రేణుక, బత్తుల నరేష్ యాదవ్, బుడిగే మల్లేష్, పేరం మల్లేష్ యాదవ్ తదితరులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు, బడుగు బలహీన వర్గాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఉద్రిక్త వాతావరణంలో నిరసన కొనసాగింది.

# బిజేపీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం

నల్గొండ టౌన్ డిసెంబర్ 26, ప్రభాతవార్త:




బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన సంఘటన దురదృష్టకరంగ భావిస్తున్నాము.. మా పార్టీ క్రమశిక్షణకు మారుపేరు మా పార్టీలో అందరం అన్నదమ్ములవలె కలిసి కట్టుగా ఉంటామన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన జరిగిన ఈ ఘటనకు జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఎలాంటి సంబంధం లేదన్నారు. పిల్లి రామరాజు యాదవ్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పక్కీరు మోహన్ రెడ్డి మధ్యలో జరిగిన గొడవకు జిల్లా అధ్యక్షుడిని బాధ్యత చేస్తూ చిత్ర పటాన్ని తగలబెట్టడం బాధాకరం సమాజంలో అన్ని సామాజిక వర్గాలు సమన్వయంతో ముందుకు వెళ్తూ జిల్లాలో అన్ని స్థానాలలో గెలుపుకోసం నేను మా కార్యకర్తలు అహర్నిశల కృషి చేస్తున్నాము. ఈ దేశంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అదేవిధంగా కేంద్ర క్యాబినెట్లో 27 మందికి మంత్రులుగా అవకాశం కల్పించిన ఘనత భారతీయ జనతా పార్టీని గతా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీసీలైనటువంటి శ్రీరామోజు షణ్ముఖ, మాదగాని శ్రీనివాస్ గౌడ్ లకు నల్గొండలో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించింది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే ఈ విధంగా బిజెపి పార్టీలో కార్యకర్తలకు అన్ని విధాలుగా అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ యొక్క మా పార్టీ అంతర్గత విషయాన్ని బీసీ సోదరులు సమయమని పాటించి మా యొక్క విన్నపాన్ని స్వీకరించి మాకు సహకరించవలసిందిగా కోరుతున్నాం. ఈ మీడియా సమావేశంలో బిజెపి పార్టీ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల అక్రమ దోపిడీపై ఉద్యమం తప్పదు :

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎడవెల్లి బాటసారి



**గరిడేపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** గరిడేపల్లి మండలంలో మద్యం దుకాణాల నిర్వాహకులు ఎమ్మార్పీ ధరల కన్నా ఒక్కో బాటిల్ పై అదనంగా 15 రూపాయలు అక్రమంగా వసూలు చేస్తూ సామాన్య ప్రజలను దోచుకుంటున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎడవెల్లి బాటసారి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో మద్యం దుకాణాలు సిండికేట్ గా మారి, బెల్ట్ షాపుల పేరుతో ప్రతి గ్రామంలో అక్రమ విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఆప్కారి శాఖను సైతం తలదన్నేలా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ అక్రమ దందా బహిరంగంగా సాగుతున్నా ఆప్కారి అధికారులు మాకు సమాచారం లేదు అంటూ బుకాయించడం దారుణం అని విమర్శించారు. మద్యం దుకాణాల అక్రమంగా దోచుకుంటున్న తీరు చూస్తే కళ్ళు చెదిరిపోతాయని,కేవలం ఒక్క మేజర్ గ్రామపంచాయతీ నుంచే రోజుకు 15 వేల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తుండగా, నెలకు దాదాపు 4.5 లక్షల రూపాయల మేర వినియోగదారులపై అదనపు భారం పడుతోందన్నారు. ఈ డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్తోందని? అధికారుల అండ లేకుండా ఇంత పెద్ద దందా సాధ్యమా? అని ఆయన ఆయన ప్రశ్నించారు. ఎమ్మార్పీ ధరలకన్నా ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా అది చట్ట విరుద్ధమే అని స్పష్టం చేశారు. తక్షణమే అక్రమ బెల్ట్ షాపులను మూసివేయాలని, అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని ప్రజలకు తిరిగి చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదవాడిని దోచుకునే మద్యం దుకాణాల సిండికేట్ దందాను ఎమ్మార్పీఎస్ సహించదని, వెంటనే 15 రూపాయల అదనపు వసూళ్లను ఆపకపోతే మండలవ్యాప్తంగా ఆందోళనలు, రాస్తారోకోలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ అక్రమ దందా పై ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు. మద్యం దుకాణాల నిర్వాహకులు మేమేం చేసినా చెల్లుబాటు అవుతుందనే ధోరణి వ్యక్తం చేస్తున్నారని, దీంతో వినియోగదారుల జేబులకు చిల్లు పడుతుందని మద్యం దుకాణాల ద్వారా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల విక్రయాల తీరు గ్రామాల్లో ప్రమాదకరంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వైన్ షాప్ ల అక్రమాలకు అడ్డుకట్ట లేకుంటే ప్రజా ఉద్యమాలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన విజయదుర్గ

**నేరేడుచర్ల డిసెంబర్ 26 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో శుక్రవారంఅమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు, ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పూలతో పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇచ్చిన అమ్మవారిని పరిసర ప్రాంత ప్రజలు దర్శించుకున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు

# నల్లగొండ వార్త

## పేదల పక్షాన అలుపెరగని పోరాటం చేసేది కమ్యూనిస్టులే

మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు



**చింతపల్లి డిసెంబరు 26 ప్రభాత వార్త:** భారతదేశ రాజకీయాల్లో సిపిఐ పార్టీ వందేళ్ల త్యాగాల, పోరాటాల ప్రజా ప్రస్థానం గర్వించదగినదని, పేదల పక్షాన అలుపెరగని పోరాటాలు చేసేది కమ్యూనిస్టులే అని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని సీపీఐ కార్యాలయంలో సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ..దశాబ్దాలుగా పేదలు, కార్మికుల పక్షాన సీపీఐ అలుపెరగని పోరాటం చేస్తోందని కొని యాడారు. పేద ప్రజలకు అండ సిపిఐ జెండాఅని, దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదేనన్నారు. సిపిఐ 100 వసంతాల ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మం లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ కు భారీ ఎత్తున కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య , కార్యవర్గ సభ్యులు, మల్లోజు శేఖర చారి, షేక్ శంషోద్దీన్, కొడిదల వెంకటయ్య, జోగు శ్రీరాములు, వర్కల నరసింహ, కాశయ్య, శెట్టిపల్లి వెంకటయ్య , కుర్మేటి చిన్నరాములు, ఇద్ది రాములు పాల్గొన్నారు..

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

....పోలేపల్లి వినోద్ కుమార్



**చింతపల్లి డిసెంబరు 26ప్రభాత వార్త:** చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాల్ లైఫ్ స్టార్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఈ నెల 29సోమవారం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పోలేపల్లి వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ఉచిత వైద్య శిబిరం నందు అనుభవజ్ఞులైన డాక్టర్లచే బిపి, షుగర్,టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయబడుతుందని తెలిపారు.చింతపల్లి మండల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు..

## వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త** మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు 11 రోజు శుక్రవారం వైభవంగా నిర్వ హించారు. ప్రాతఃకాలంలో సుప్రభాత సేవతో ప్రారంభించి శ్రీ రామ, శ్రీకృష్ణ, శ్రీ గోదా, శ్రీ రామానుజ అష్టోత్రాలను అర్చకులు పటించారు .తిరుప్పావై పాశురాలను గానం చేశారు. ఆరగింపు నీరాజన మంత్రపుష్ప తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు. సాయంకాలం శ్రీ గోదాదేవికి పూలు, పండ్లు, కుంకుమలతో అర్చనలు చేసి మహిళలకు సౌభాగ్య ద్రవ్యాలను అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.






# తగ్గేదేలే... వచ్చే పదేళ్ల కాలంలో వరుసగా కాంగ్రెస్ దే విజయం

భువనగిరి కాంగ్రెస్ కంచుకోటగా మార్చాలి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు సన్మానం





**బీబీనగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఎన్నిక ఏదైనా సరే తగ్గేదేలే... వచ్చే పదేళ్ల కాలంలో వరుసగా స్థానిక ఎన్నికలకు మొదలు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు ప్రజలతో కలిసి పనిచేసి మంచి పేరు సంపాదించి చరిత్రలో నిలవాలని అన్నారు. గ్రామ పాలనలో బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ అహంకారానికి తావివ్వకుండా ప్రజలతో కలిసి మెలిసి పనిచేయాలని ఆయన సూచించారు. భువనగిరి నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మార్చాలని, అంతర్గత విభేదాలు లేకుండా ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ స్థానాలు గెలుపొందాయి అని అన్నారు. భువనగిరి నియోజకవర్గం 40 సంవత్సరాల అనంతరం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని, 40 ఏళ్ల పోరాటం తర్వాత భువనగిరి చరిత్ర కాంగ్రెస్ పార్టీ తిరగ రాసిందని అన్నారు. భువనగిరి నియోజకవర్గం లో మార్పు మొదలైందని, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల తర్వాత అత్యధిక సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర తిరగ రాయడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కాలువల మరమ్మత్తుల కోసం 485 కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నదని వివరించారు. నియోజకవర్గ పరిధిలో పలు రోడ్ల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులతో పనులు చేయ నున్నట్లు తెలిపారు. ప్రతి ఊరికి బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రతి హాస్టల్లో వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడానికి ఎన్నో త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమే

:సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ




**రామన్నపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త** ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం ముఖ్యం కాదని, ప్రజల సమస్యలు తీర్చడం ముఖ్యమని తెలిపిన పార్టీ సిపిఐ మాత్రమేనని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ జెండా ఆవిష్కరించి సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ, సిపిఐ పార్టీ ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో డిసెంబర్ 26, 1925న ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు సిపిఐ పార్టీ ప్రజల అవసరాలకు అనుగుణంగా, ప్రజా సమస్యల పరిష్కారమే నినాదంగా, ఎందరో నాయకులు తమ జీవితాలను త్యాగం చేశారని పూర్తి చేశారు. కొందరు తమ ప్రాణాలను సైతం అర్పించారని, రాజకీయాలంటే ఎమ్మెల్యే ,ఎంపీ పదవులు కాదని ప్రభుత్వాలు ఏర్పాటు చేయడమే కాదు ప్రజా సేవ చేయడం, ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం ప్రజల అవసరాలను తీర్చడమే నిజమైన రాజకీయమని నిరూపించినటువంటి పార్టీ సిపిఐ అని దానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి, బొమ్మగాని ధర్మ బిక్షం, గుర్రం యాదగిరి రెడ్డి , ఎం.పీలుగా, ఎమ్మెల్యేలుగా రికార్డు మెజారిటీలతో గెలిచి కూడా తమ ఆస్తులను,జీవితాలను త్యాగం చేశారే తప్ప ఎవరు కూడా ఆస్తులను కూడ పెట్టుకోలేదని రామన్నపేటలో బడుగు వెంకటయ్య, ఎర్ర అర్జున్ సిపిఐ పార్టీకి ఎనలేని సేవలు చేశారని నేడు వారి అడుగుజాడల్లోనే సిపిఐ పార్టీ వారసులంగా ప్రజల మధ్య ఉంటున్నామని అన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని చూసి దేశమంతా గర్వపడుతుందని,నిరుపేదలు లేని రాష్ట్రంగా వారు చేసిన కృషిని అందరూ అభినందిస్తున్నారని,నేడు దేశమంతా కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని నిజమైన రాజకీయాలంటే కమ్యూనిస్టులదే అని అందరికీ అర్థం అవుతుందని, సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జనవరి 18న జరిగే భారీ బహిరంగ సభను పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ రామన్నపేట పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, ఏఐటియుసి మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంత, భారతమ్మ, గంగాపురం వెంకటయ్య వీరమల్ల వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం యాదయ్య, కళ్లెం యాదగిరి, సంగిశెట్టి పాండు, ఊట్కూరు కృష్ణ, ఐలాపురం నరసింహ, రచ్చ దయాకర్, పర్షా సుదర్శన్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల సర్పంచుల ఫోరం ఏకగ్రీవ ఎన్నిక

**భువనగిరి రూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం ఏకగ్రీవ ఎన్నిక వివరాలు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా జక్కా రాఘవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కటికే జంగయ్య యాదవ్,కాశపాక శ్రీరామ్,నాగేల్లి గిరిజా రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ర్యాకల సంతోష శ్రీనివాస్,కార్యదర్శిలుగా బోయిని కళ పాండు,కంకల లలిత కిష్టయ్య,సంయుక్త కార్యదర్శిలుగా కొండూరు ధనమ్మ సత్యనారాయణ గౌడ్,తోటకూరి శంకరయ్య, కోశాధికారిగా,పడాల వెంకటేశ్వర్లు,కార్యవర్గం సభ్యులుగా,గోద రమాదేవి శ్రీనివాస్ గౌడ్,గాదే యశోద,కమ్మగాని మనోహర నరసింహ గౌడ్ లను మండల సర్పంచ్ ల ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు తెలిపారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న భువనగిరి మండల సర్పంచ్ లందరికీదరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్లు ఎడ్ల సత్తిరెడ్డి,బల్గూరి మధుసూదన్ రెడ్డి నాయకులు.. కేశపట్నం రమేష్,గోద శ్రీనివాస్ గౌడ్,బోయిని పాండు,కంకల కిష్టయ్య,సుబ్బూరు రమేష్,ర్యాకల శ్రీనివాస్ నోముల మహేందర్ రెడ్డి,కమ్మగాని నరసింహ గౌడ్,మధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలపై విద్యుత్ ఏడీఈ కి వినతి

**బీబీనగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మండలంలోని రాముని గుండ్ల తండా పంచాయతీ పరిధిలోని నాలుగు తండాల లో నెలకొన్న విద్యుత్ సమస్యల పై రాముని గుండ్ల తండా సర్పంచ్ గోపీనాయక్ ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్ లు శుక్రవారం బీబీనగర్ సబ్ డివిజన్ ఏ డి ఈ కలిసి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలలో తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని వాటిని పరిష్క రించాలని కోరినట్లు తెలిపారు. విద్యుత్ సమస్యను పరిష్కరిస్తానని ఏడీఈ తెలిపినట్లు చెప్పారు.

## ఆజింపేట సర్పంచ్ లింగస్వామికి సన్మానం

**అడ్డగూడూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త:**



మండలం లోని ఆజింపేట సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన కన్నెబోయిన లింగస్వామి యాదవ్ ను అతని చిన్ననాటి స్నేహితులు శుక్రవారం శాలువలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. చిన్న వయసులో తమ స్నేహితుడు ప్రజాప్రతినిధిగా ఎన్నికవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇటికాల నరేష్, లింగాల సోమన్న, కన్నెబోయిన మల్లేష్, దొంతరబోయిన మోహన్, జూలూరి మల్లేష్ పాల్గొన్నారు.

# ఓటమి తర్వాత కూడా మాట నిలబెట్టుకున్న శీల వెంకన్న

కోటమర్తి గ్రామంలో నమాజ్ వేదిక నిర్మాణానికి శంఖుస్థాపన



**అడ్డగూడూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మండలంలోని కోటమర్తి గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి శీల వెంకన్న యాదవ్ ముస్లిం సోదరులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటమి ఎదురైనా, ముస్లిం సోదరుల పండుగల సందర్భంగా నమాజ్ నిర్వహణకు వేదిక ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట మేరకు శుక్రవారం వేదిక నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు శీల ఎలేందర్, గూడ శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బంటు వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ డిసెంబర్ 26 ప్రభాతవార్త** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)మిర్యాలగూడ సాగర్ రోడ్ లో సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జెండాను సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణం చేసి 101 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంలో గ్రామ గ్రామాన జండా ఆవిష్కరణ చేసి 100 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రయాణం కొనసాగించిందన్నారు. 2026 జనవరి 18వ తేదీన ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున 5 లక్షల మందిని సమీకరణ చేసి 100 సంవత్సరాల ముగింపు సభ జరగనుందన్నారు. ఈ ముగింపు సభకు 40 ప్రపంచ దేశాల నుండి ప్రతినిధులు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అంజన్న, పెళ్లి




రామలింగం, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, ఏఐటిసి నాయకులు ఎండి సయ్యద్,దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, మహిళా సమైక్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ,ఎగ్రబోతు పద్మ, ఎస్కె షమీం, సమితి సభ్యులు ఎగ్ర మాద శ్రీనివాస్ రెడ్డి, సులోచన, ప్రజానాట్యమండలి నియోజకవర్గ నాయకులు వెన్నెల, వెంకన్న,రహీం,వల్లపు దాస్ రమేష్, అనంత వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ




# వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు..

భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమాలు



**మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త** పట్టణం లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవాలయంలో ధనుర్మాస వ్రత పూజలు ఘనంగా జరుగుతున్నాయి. తిరుప్పావై వేడుకల్లో భాగంగా శుక్రవారం 11వ రోజు శ్రీ గోదాదేవి అనుగ్రహించిన తిరుప్పావై వ్రత పాశ్వాలను అర్చకులు రంయ్యాల ఫణికుమారాచార్యులు, సునీల్ కుమారా చార్యులు, వరుణ్ కుమారా చార్యులు పఠించి వివరించగా పలువురు దంపతులు శ్రీ సుదర్శన హోమం జరిపారు. గీతామందిర్లో జరుగుతున్న ప్రత్యేక పూజలకు ఈ నెల 28న శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి హాజరు కానున్నట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ బండారు కుశలయ్య తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి అనుగ్రహ భాషణం ఆలకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద్, గోళ్ళవేణు,మాజీ కౌన్సిలర్ సత్యవేణి శ్రీనివాస్ (ఆయిల్), రైస్ మిల్లర్స్ కోశాధికారి గందె రాము తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ బదిలీ



**మిర్యాలగూడ డిసెంబర్ 26 (ప్రభాతవార్త)** మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటిను బదిలీ చేస్తూ గురువారం రాత్రి ప్రభుత్వ జారీ చేసింది. నారాయణ్ అమిత్ ను నారాయణ్ పేట్ జిల్లా అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీస్)గా బాధ్యతలు పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు. సబ్ కలెక్టర్ గా నారాయణ్ అమిత్ 5 సెప్టెంబర్ 2024 మిర్యాలగూడలో బాధ్యతలను చేపట్టారు. తన 15 నెలల కాలంలో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన పేదలందరికీ అందించేందుకు కృషి చేశారు. ఆక్రమదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడి అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేశారు. ధాన్యానికి మద్దతు ధర ఇప్పించేందుకు నిరంతరం పర్యవేక్షణ జరిపి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేశారు. ఇటీవల జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల గ్రామపంచాయతీ మూడు విడుదల ఎన్నికల పోలింగ్ పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా తన వంతు కృషిచేసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిచే ప్రశంస పత్రం అందుకున్నారు. సబ్ కలెక్టరేట్ రెవెన్యూ డివిజన్ పరిధిలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వపరమైన సేవలను అందించారు. తక్కువకాలం పనిచేసిన రాజకీయ పార్టీల అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారు.

# విష్ణు సేవలు స్ఫూర్తి దాయకం

బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సిద్ధార్థ

**మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త** మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దివంగత కుర్ర విష్ణు( కోటేశ్వరరావు) సేవలు స్ఫూర్తి దాయకం అని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహ రెడ్డి, బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థలు అన్నారు. శుక్రవారం విష్ణు (కోటేశ్వరరావు) ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో రోగులకి పాలు పండ్లు పంపిణీ చేసి హనుమాన్ పేట బ్రిడ్జి వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, ఎండి మగ్దూం పాషా, ఎండి ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, సాదినేని శ్రీనివాసరావు, పూనాటి లక్ష్మీనారాయణ, పద్మశెట్టి కోటేశ్వరరావు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, లింగంపల్లి చిరంజీవి, వింజం శ్రీధర్, రామఅవతారం, ఐల వెంకన్న, గంగుల బిక్షం యాదవ్,ఎండి షోయబ్, దైద వెంకన్న, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త



అనారోగ్యం బారినపడి మృతి చెందిన తమ స్నేహితుడి కుటుంబానికి రూ. 40 వేలు ఆర్థిక సాయం అందజేసి తామున్నామంటూ భరోసా కల్పించారు చిన్న నాటి స్నేహితులు. ...మిర్యాలగూడ మండలం ఆలగడపకు చెంది న19981999 బ్యాచ్ పదోతరగతి విద్యార్థి షేక్ సైదులు అనారోగ్యం తో మృతి చెందాడు. విషయం తెలిసిన బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ 40 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు మనోహర్ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ తమతో కలిసి చదువుకున్న సైదులు తక్కువ వయసులో అనారోగ్యానికి గురై మరణించడం కలచి వేసిందన్నారు. భవిష్యత్ లో ఫౌండేషన్ తరపున సాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ సభ్యులు ముసిలి శ్రీను, కత్తి అంజి, గంగయ్య, పూసపాటి సైదులు, మంద శ్రీను, వెంకటయ్య, మంద వెంకన్న, సురేష్, రామన్న, కాటయ్య తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి..

: సాదినేని శ్రీనివాసరావు

**మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త** రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి తరపున పోటీ చేసే అభ్యర్థులు వార్డులలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ రాబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా సన్నాహక సమావేశం పార్టీ కార్యాలయంలో



నిర్వహించారు. ఓటర్లను కలిసి ఇంటి ఇంటి ప్రచారం చేయాలనీ కోరారు. ముత్తిరెడ్డి కుంటకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిలుకూరి వెంకటేశ్వర్లు ఆ పార్టీకి రాజీనామా చేసి సాధినేని శ్రీనివాస్ రావు, చిలుకూరి శ్యామ్, పురుషోత్తం, బంటు గిరి, ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బంటు సైదులు, ఎడ్ల రమేష్, సజ్జల నాగిరెడ్డి, రాజిరెడ్డి, వేణు, దాసరాజు శివ, అశోక్, చిల్లంచర్ల అభి, నవీన్, బాషా, రవికుమార్ లు పాల్గొన్నారు.

# స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ

వేములపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త



స్వతంత్ర ఉద్యమ కాలం నుండి నేటి వరకు అలుపెరుగని పోరాటం చేస్తున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో 101 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో జండా ఆవిష్కరించి మాట్లాడారు. చరిత్రపుటల్లో నిలిచిపోయిన చరిత గల పార్టీ సిపిఐ అని ప్రజాస్వామ్య పరిరక్షణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తూ నేటికీ కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల తరపున కొట్లాడుతూ ఎన్నో సంస్కరణలకు కారణమైందని కొనియాడారు, 101 సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభకు కమ్యూనిస్టు వాదులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో వేములపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల నాగయ్య మంగాపురం కార్యదర్శి రంగారెడ్డి తిమ్మారెడ్డి గూడెం సిపిఐ వార్డు మెంబర్ కత్తుల భిక్షం,నాయకులు బోస్కో పరమేష్, తగ్రి ప్రసాద్,జిల్లా ధనమ్మ, కదురూ శిరీష, షేక్ అజ్మత్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## హైందవ ధర్మ పరిరక్షణకు ప్రాణాలర్పించిన వారి త్యాగాలు మరువలేని

### బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

**నేరేడుచర్ల డిసెంబర్ 26 ప్రభాతవార్త** హైందవ ధర్మ పరిరక్షణకు ప్రాణాలర్పించిన వారి త్యాగాలు మరువలేనివని అని జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు, శుక్రవారం నేరేడుచర్లలో బీజేపీ పార్టీ పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీర్ బాల్ దివస్ కార్యక్రమంలో అమృతపుత్రులకు నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడుతూ హైందవ ధర్మ రక్షణ కోసం 6, 9 ఏళ్ల వయసులోనే సింహాల్లా గర్జించిన సిక్కు వీరబాలులు, మతం మారమన్న మొఘల్ నవాబు వజీర్ ఖాన్‌కు ఎదురొడ్డి, గోడల మధ్య సజీవంగా బంధించబడి కూడా ధర్మం కోసం ప్రాణత్యాగం చేసిన జోరావర్ సింగ్, ఫతే సింగ్ ల త్యాగం ఎన్నటికీ మరువలేనిదని కొనియాడారు. వారి వీరత్వం,



శౌర్యం, ఆత్మాభిమానం నేటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నా యన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు జూలూరి అశోక్, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చెరకు రాము, దేవిరెడ్డి నాగిరెడ్డి ,నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పై సిపిఐ అలుపెరగని పోరాటం

### సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు: ధనుంజయ నాయుడు




**నేరేడుచర్ల డిసెంబర్ 26 ప్రభాతవార్త** ప్రజా సమస్యలపై సిపిఐ అలుపెరగని పోరాటాలు చేస్తుందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు, శుక్రవారం నేరేడుచర్ల లో సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ శాతం వార్షికోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణన అనంతరం మాట్లాడుతూసిపిఐ పార్టీ ఒక స్వచ్ఛంద రాజకీయ సేవా సంస్థ అని ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రజలకు సేవ చేయాలే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు, దేశంలో ఉన్న వివిధ వర్గాలైన విద్యార్థి యువజన మహిళా రైతు కార్మిక శ్రామిక రంగాలకు అండగా ఉండేందుకు దేశవ్యాప్తంగా అనేక ప్రజా సంఘాలు నిర్మించి, దేశంలోనే ఆదర్శంగా నిలిచిన మొట్టమొదటి పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు, జనాభాలో సగభాగమైన మహిళలకు చట్టసభల్లో ముప్పై మూడు శాతం రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటు సాక్షిగా ఆనాటి సిపిఐ ఎంపీ గీతా ముఖర్జీ నాయకత్వంలో అనేక ఉద్యమాలు నిర్వహించి సాధించిన చరిత్ర సిపిఐ పార్టీది అని అన్నారు, భూమి కోసం భుక్తి కోసం శ్రమ దోపిడీ విముక్తి కోసం అలుపెరగని పోరాటాలు చేసి కార్మిక వర్గ శ్రేయస్సు కై పోరాడిసాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తొక్కిపెట్టిందని అయినా మళ్ళీ పోరాటలు కొనసాగిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికే భరత్ దోమకొండ మనోజ్ ఉల్లెందుల దుర్గయ్య కల్లూరు సుబ్రహ్మణ్య చారి వెంకటాచారి రామస్వామి పాల్గొన్నారు

## పెన్షనర్లకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి

### జిల్లా అధ్యక్షుడు రాంబాబు


**నేరేడుచర్ల డిసెంబర్ 26 ప్రభాతవార్త** ప్రభుత్వం పెన్షనర్లకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి రాంబాబు డిమాండ్ చేశారు, శుక్రవారం నేరేడుచర్ల లోని పెన్షనర్ భవనంలో సామూహిక జన్మదిన వేడుకలు పెన్షనర్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్లకు రావాల్సిన డిఏలు పిఆర్ సి ఉచిత వైద్య సౌకర్యము వెంటనే అందించాలని కోరారు, ప్రతి పెన్షనర్ ఆర్థిక భద్రతను కాపాడుకోవాలని శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సూచించారు, కీర్తిశేషులు డిఎస్ నకార కృషి ఫలితంగా పెన్షన్ ప్రభుత్వ బిక్ష కాదని హక్కు అని పేర్కొన్నారు, అనంతరం ఈ నెలలో జన్మించిన చింతల మల్లయ్య, ఇంజమూరి యల్లమ్మ లను, పెన్షనర్ దినోత్సవ సందర్భంగా నూకల కమలమ్మ వల్లభనేని ఝాన్సీ లక్ష్మి, సూరోజ్ సీతారాములు, బొడ్డుపల్లి సుందరయ్య,జిల్లా అధ్యక్షుడు



రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్యాంసుందర్ రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించి, నిరుపేదలైన నవీన్, అనిల్ ఒక్కొక్కరికి 2000 రూపాయల విలువగల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, పెన్షనర్ల సంఘం నాయకులు పోతుగంటి సత్యనారాయణ, బి బుద్ధారెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, చావా వీరభద్రరావు, కొప్పుల రంగారెడ్డి, పీశ్రీరామ్ రెడ్డి, పి థెరిస్సా, డి వెంకటమ్మ, జిలకర రామస్వామి, ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## శ్రీవేంకటేశ్వరునికి వైభవంగా పాలాభిషేకములు

### మేళ్ళచెరువు డిసెంబర్26 ప్రభాతవా ర్త



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవ 11వ రోజు కార్య క్రమాలలో భాగంగా పాలాభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 11వ పాషురగానం, పఠనం, కార్య క్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నరగిరినాధుని రాఘవా చార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధా కృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పీఆర్ టీ యు రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడిగా ప్రభాకర్ రెడ్డి




**నేరేడుచర్ల డిసెంబర్ 26 ప్రభాతవార్త** పీఆర్ టీ యు రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడిగా నేరేడుచర్లకు చెందిన చల్లా ప్రభాకర్ రెడ్డి నియమితులైనారు. ఈ సందర్భంగా పీఆర్ టీ యు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంలు కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నా ఎంపికకు సహకరించిన రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, తీగల నరేష్, రాష్ట్ర అసిసోయేట్ అధ్యక్షులు మన్నెం వెంకటరెడ్డి, కట్టా శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు యడవల్లి సత్యనారాయణ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు మూలగుండ్ల వెంకటరెడ్డి, హుజూర్ నగర్ మండలశాఖ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




## మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం మార్పు జాతిపితను అవమానించడమే

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 26, ప్రభాత వార్త :



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కం చట్టం 2005 ను రద్దు చేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 197 బిల్లుతో కొత్త చట్టం తేవా లని ప్రయత్నించడం భారత జాతీయ పిత మహాత్మా గాంధీ ని అవమానించడమేనని రైతు సంఘం రాష్ట్ర నాయకులు పల్లె వెంకటరె డ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో పొట్టి శ్రీరాము లు సెంటర్ వద్ద కేంద్రం ఉపాధి హామీ చట్టం విషయంలో తెస్తు న్న కొత్త బిల్లు ప్రతులను రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేసి అనంత రం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కొత్త చట్టం గ్రామీణ కూలీలకు ఉపాధి లేకుండా చేసే విధంగా ఉంద న్నారు. ఉపాధి హామీ పనులను 125 పని దినాలు పెంచుతూ 60 రోజులు పని నిషేధం విధించారని అన్నారు. గతంలో కేంద్రం ఇచ్చిన వాటాను తగ్గిస్తూ రాష్ట్రాలపై పెనుబారం వేస్తూ ఈ పథకాన్ని న్ని నీరు కార్చే విధంగా ప్రయత్ని స్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీలు ఆధార్ కార్డు సంబంధం లేకుండా పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘా ల నాయకులు దుగ్గి బ్రహ్మం, శీలం శ్రీను పోసన బోయిన హు స్సే న్, రేపాకుల మురళి, పాశం వీరబాబు పాశం వెంకట్ నారా యణ, షేక్ కాసిం, ఇంటి తిరప య్య, షేక్ సైదా మదూరి నరసిం హచారి, పంగ వెంకటి, మీగడ రాములు, వీర స్వామి, మాధవ రావు, చికూరు తిరుపయ్య, దుగ్గి వేణు కొరివి రాజు, నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా తిరుప్పావడ సేవలు, మహాలక్ష్మీ యజ్ఞం

నేరేడుచర్ల డిసెంబర్ 26 ప్రభాతవార్త



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా శుక్రవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో తిరుప్పావడ సేవలు, మహాలక్ష్మి యజ్ఞాన్ని నిర్వహించారు, ఆలయ పూజారి బృందా వనం శ్రీరామ నరసింహతేజ,నరసింహలఆధ్వర్యంలో వేకువజామున ప్రత్యేక అభిషేకాలు, తిరుప్పావై 11వ పాశురాన్ని పఠించారు, అనంతరం ఆలయ ఆవరణలో నిమంటపంలో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా శ్రీ మహాలక్ష్మి హనుమత్ నరసింహ సుదర్శన యజ్ఞాన్ని నిర్వహించారు, అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు భక్తులు పాల్గొన్నారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలురాచకొండ నాగమాధవరావు, మా శెట్టి సైదయ్య, అళ్ళు శేఖర్, కందిబండ శ్రీనివాసరావు,ముక్కపాటి వెంకటేశ్వరరావు, మా శెట్టి మోహన్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ముఖపాటి శ్రీను, గెల్లి లక్ష్మీనారాయణ,కొక్కండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## శెట్టయ్య మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్



**తుర్కపల్లి ,డిసెంబర్ 26 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు సుంకరి శెట్టయ్య మరణించడంతో ఆయన పార్థవదేహానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుంకరి శెట్టయ్య మృతి చెందడం బాధాకరమని అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఒక పెద్ద దిక్కుగా ఉన్న సెట్టయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య, భాస్కర్ నాయక్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ దొంకని వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు పనగట్ల సుదర్శన్ గౌడ్, సర్పంచులు భూక్య రాజారాం నాయక్, సోన్నాయిల రఘు, నాయకులు, పాల్గొన్నారు

## కమ్యూనిజానికి 100 ఏళ్ళు



**మోటకొండూర్, డిసెంబర్ 26, ప్రభాతవా**

క్తమ్యూనిజం పుట్టి నేటికి వందేళ్ళు పూర్తి అయ్యాయని, కమ్యూనిజంతోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా సి పి ఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. సి పి ఐ వందేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా మోటకొండూర్ మండల కేంద్రంలో సి పి ఐ జెండా ఆవిష్కరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ 19 25లో స్థాపించడం జరిగిందని, భారతదేశానికి స్వాతంత్ర్య పోరాటం లో ముందుండి పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత మన తెలంగాణ బ్రిటిష్ పాలనలో ఉన్నదని మన తెలంగాణ మనకు కావాలని,ఆ రోజుల్లోనే భారత కమ్యూనిస్టు పార్టీ వెట్టి చాకిరి విముక్తి, దున్నేవారికి భూమి కావాలని తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చినదని, ఆనాటినుండి నాటి నుండి నేటి వరకు పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.అధికారంలో ఉన్న లేకున్నా 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లాలో జనవరి 18న జరిగే 100 సంవత్సరాల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగే బహిరంగ సభకు లక్షలాది మంది తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధ గాని మాణిక్యం,సిపిఐ సీనియర్ నాయకులు రేగు సిద్దయ్య,మండల కార్యవర్గ సభ్యులు ఆలేటి బాలరాజు,బోల శ్రీనివాసు, బీరకాయల మల్లేష్,జీవికలపల్లి పాండు,బొలగాని అశోకు,జీవికిలపల్లి గణేష్,రేగు యాదయ్య, బీరకాయల మధు,ఎండి గుంశీ, కుమారస్వామి, రేగు పాండు,గడ్డం శీను, కట్ల శీను తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబాలకు గృహ భద్రత కల్పించడం ప్రభుత్వం లక్ష్యం

**.యాదగిరిగుట్ట, డిసెంబర్ 26,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి పోచమ్మవాడకు చెందిన రహీం రజియా దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్న తమ కుటుంబానికి, ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నిర్మాణం చేసుకోవడం తమ జీవితంలో మరిచిపోలేని ఆనంద క్షణమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షంలో నిలబడి నిజమైన ప్రజా పాలన అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య మాట్లాడుతు నిరుపేద కుటుంబాలకు గృహ భద్రత కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆలేరు



నియోజకవర్గంలో ఇల్లు లేని అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మేకపోతు, పట్టువస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమం లో గుండ్లపల్లి భరత్ గౌడ్, బందారపు బిక్షపతి, సలాం,రాజేష్,మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

## రాక్స్ యూత్ రూ. 30 వేలు సాయం



**రాజాపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**

రాజాపేట పట్టణంలోని రాక్స్ యూత్ అసోసియేషన్ లో ఒక సభ్యుడైన (ఈవెంట్ కో ఆర్డినేటర్) కొత్త ఉమేష్ అమ్మ కొత్త ఎల్లమ్మ మరణించగా శుక్రవారం కుటుంబాన్ని పరామర్శించిన స్నేహితులు యూత్ సభ్యులు అందరు 30, 000 రూపాయలు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**తుర్కపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం గోపాల్ పురం, నాగాయపల్లి గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచులు పుట్ట సాయిలు, రాజశేఖర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రెండు గ్రామాల్లో 4379 జీవాలకు ఉచిత నటల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ మందుల వలన గొర్రెలలో అంతర్పరాన్న జీవులు నశించి, అధిక బరువు ,వ్యాధి నిరోధక శక్తి పునరుత్పత్తి సామర్థం పెరుగుతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు శ్రీశైలం, లోకియా, వార్డు సభ్యులు కనకయ్య, కనకమ్మ, దాసరి శ్రీశైలం ,పశువైద్య సిబ్బంది రాఘవేంద్ర, షంషద్దీన్ ,బాలేష్ ,ప్రవీణ్ పాల్గొన్నారు

## నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు: ప్రకాష్ రెడ్డి



**ఆలేరు, డిసెంబర్ 26,ప్రభాతవా ర్త**

తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అందులో ఎలాంటి నిజం లేదని కందడి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన సూరారం యాదగిరి అనే వ్యక్తితో తనకు ఎలాంటి వ్యక్తిగత , వ్యాపార సంబంధాలు లేవని అన్నారు. ఎక్సెన్స్ యజమాన్యం తరఫున సుదర్శన్‌తో కలిసి కేవలం సైడ్ డెవలప్మెంట్ కోసం మాత్రమే అగ్రిమెంట్ చేసుకున్నామని తెలిపారు. కొన్ని సైట్ల విషయంలో లావాదేవీల సమస్య ఉందని చెబుతూ సూరారం యాదగిరి చెక్కు ఇచ్చాడని, అయితే అది క్లియర్ కాకపోవడంతో ఈ వివాదం మొదలైందని అన్నారు. ఈ క్రమంలో తమపై అసత్య ఆరోపణలు, చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని మండిపడ్డారు. తనపై కులం పేరుతో దూషించినట్లు వస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి నిజం లేదని, సూరారం యాదగిరి కులం ఏదో కూడా తనకు తెలియదని ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. తప్పుడు ఆరోపణల ద్వారా తన ప్రతిష్టను దెబ్బతీయాలనే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమం లో శేఖర్ రెడ్డి,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




## జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

**రాజాపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

రాజపేట అంబెడ్కర్ నగర్ లో మరణించిన కొత్త ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు జైశ్రీరాం ఫౌండేషన్ తరుపున 5000 రూపాయలు శుక్రవారం ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్ గౌడ్, దాచేపల్లి రాజు, కోయ మధు, కుమ్మరి లక్ష్మణ్, సాధనబోయిన శంకర్, సంగెం మధు, బిర్రు సురేష్, ఎర్రగోకుల వినోద్, చిగ్గుళ్ల బీరప్ప, మాల్యాల భరత్, చింతల కృష్ణ, కాలనీ వాసులు ఎర్రగోకుల కృష్ణ, చింతల కోటయ్య, హనుమంతు, లింగం, సదానన్దద, వరుణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జెండా ఆవిష్కర ణ

**రాజాపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**



సీపీఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని చల్లూరు గ్రామము లో శుక్రవారం సీపీఐ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అందరు కలిసి గ్రామములో నూతన పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి గా గుంటి యాదగిరితో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటి యాదగిరి మాట్లాడుతూ గ్రామంలో 322 సర్వే నెంబర్ భూ సమస్య తో 30 సంవత్సరాల నుండి ఎంతోమందికి ఇబ్బందులున్నాయన్నారు. రైతుల పక్షాన ఆమరణ నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధమన్నారు.322 లో 1600 ఎకరాలకు 3000 ఎకరాలుగా మార్చినారని,డబల్ రిజిస్ట్రేషన్ అయినాయన్నారు. అన్ని సమస్యలు పరిష్కరించేందుకు పార్టీ తరఫున పోరాటాలు నిర్వహిస్తామన్నారు.పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌కు సన్మానం

**ఆలేరు, డిసెంబర్ 25, ప్రభాతవా ం**



క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని వరంగల్‌కు చెందిన ఫైన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్ గంపల రాజు కుమార్‌ను ఆలేరు పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం దళిత సంఘాల సీనియర్ నాయకుడు గ్యార నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాజు కుమార్‌కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యా రంగంలో ఆయన చేస్తున్న విశేష సేవలను కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీసా కిరణ్, ఎర్ర ప్రశాంత్, పాషా భాయ్, కొంపల్లి సందీప్, ధీరజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ జోన్ గా పల్లె ప్రకృతి వనం

**రాజాపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**



రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో పల్లె ప్రకృతి వనం వాకింగ్ జోన్ గా మార్చి ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు సర్పంచి పల్లె సంతోష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన వార్డు సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి పల్లె ప్రకృతి వనం స్థలం వద్ద జెసిబి, డోజర్ ద్వారా రోడ్లు పనులు చేయించారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. .

## రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ను కలిసిన సర్పంచ్ నూతనకల్..

*డిసెంబర్ 26 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామ సర్పంచ్ గా ఇటీవల ఎన్నికైన



ఇమ్మడి జయకుమార్ రైతు కమిషన్ సభ్యులు డిసిసి మాజీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ను శుక్రవారం గుమ్మడవెల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చెవిటి వెంకన్న యాదవ్ సర్పంచ్ జయకుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంట్ల చంద్రారెడ్డి తోణుకునూరి సైదులు గౌడ్ పాల్వాయి పరశురాములు ప్రసాద్ కట్ట సంజీవరెడ్డి గంగాధరి శ్రీధర్ లక్ష్మణ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

*నూతనకల్.. డిసెంబర్ 26 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన ధర్మారపు సురేష్ కు సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ



కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం చెక్కును పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రు మండల యూత్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ చిర్ర శ్రీనాథ్ గౌడ్ లింగాల వెంకన్న తదితరులు ఉన్నారు

## ఇందిరమ్మ చీరలు పంపిణీ

*నూతనకల్.. డిసెంబర్ 26 ప్రభాతవార్త....*

మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ పాండవుల



లింగన్న ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు అమలవుతుండడంతో కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు పూర్తిగా నమ్మకం ఉందని అందువల్లనే గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించారని తెలిపారు ఈ కార్యక్రమంలో గంట వెంకన్న సుమతి గ్రామస్తులు పాల్గొన్నారు

## అలుపెరుగని యోధుడు మూరగుండ్ల లక్ష్మయ్య సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఘన నివాళి

*మద్దిరాల :డిసెంబర్ 26ప్రభాత వార్త:*

ప్రజా పోరాటాలలో ప్రజా ఉద్యమాలలో అలుపెరుగని పోరాట యోధుడు మూరగుండ్ల లక్ష్మయ్య అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం నాడు మద్దిరాల మండలం ముకుందాపురం గ్రామంలో జరిగిన లక్ష్మయ్య సంతాప సభలో పాల్గొని



ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తన కొరకు తను జీవించేవాడు మనిషి అని, ప్రజల కొరకు జీవించేవాడు మహామనిషి అని, ప్రజల సమస్యలే తన సమస్యలుగా ప్రజా జీవితంలో ఉంటూ గ్రామస్థాయి వార్డు మెంబర్ నుంచి జెడ్పిటిసి స్థాయి వరకు ఎదిగి ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలు నిర్వహించి ముఖ్యంగా భూ పోరాటం నిర్వహించి కబ్జా లో ఉన్న రైతులకు ప్రభుత్వ హక్కు పత్రాలు ఇవ్వాలని రైతాంగాన్ని సమీకరించి అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘన చరిత్ర మూరగుండ్ల లక్ష్మయ్యది అని ఆయన గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలోనే జీవించాడని, ఎర్ర జెండా భుజాన వేసుకుని కడవరకు కమ్యూనిస్టుగా జీవించాడని, ప్రస్తుత సమాజంలో కమ్యూనిస్టుగా జీవించడం చాలా గొప్ప విషయమని నైతిక విలువలకు నీతికి నిజాయితీకి మారుపేరే కమ్యూనిస్టులని ఎలాంటి స్వార్థం లేకుండా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప సద్గుణం కమ్యూనిస్టులకు మాత్రమే ఉంటుందని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ఇచ్చిన ఎర్రజెండా ఈ ప్రాంతంలో రెపరెపలాడే విధంగా ప్రతి ఒక్కరూ అంకిత భావంతో ముందుకు కొనసాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో యల్లంల యాదగిరి అధ్యక్షత వహించగా... సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, యల్లావుల రాములు, కోటగిరి యాదగిరి రావు ములకలపల్లి రాములు కంబాల శ్రీనివాస్ బద్దం కృష్ణారెడ్డి బూర వెంకటేశ్వర్లు డేగల జనార్ధన్, తొట్ల ప్రభాకర్ గుండు వెంకటేశ్వర్లు, ఆకుల లింగయ్య బుక్క రాంబాబు, కందాల శంకర్ రెడ్డి చిలకరాజు శ్రీను, ఉప్పతల కోటమ్మ మూరగుండ్ల లక్ష్మయ్య కుమారులు శ్రీనివాస్ సతీష్ ఖమ్మం పాటి అంతయ్య పాల్గొన్నారు

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

*తుంగతుర్తి . డిసెంబర్ 26. ప్రభాత వా*

గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో గెలిచిన వెంటనే మొదటి పనిగా మురికి కాల్వలను సిబ్బందితో కలిసి శుభ్రం చేయించి మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోడేటి యాదగిరి, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రామాలయంలో కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

*తుంగతుర్తి . డిసెంబర్ 26. ప్రభాతవా*

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 11వ రోజు 11వ పాశురాన్ని అర్చకులు కాటూరి రామాచార్యులు పఠించారు. మహిళలు మంగళహారతులతో ప్రదర్శనగా వచ్చి కుంకుమార్చన, అభిషేకాలు వంటి పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు భక్తి పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. దీంతో ఆలయంలో ధనుర్మాస శోభ సంతరించుకుంది.






## అన్నారం గ్రామంలో నూతన పైప్ లైన్ ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

*తుంగతుర్తి. డిసెంబర్ 26. ప్రభాతవా*

అన్నారం గ్రామపంచాయతీ అభివృద్ధి పనులలో భాగంగా మిషన్ భగీరథ



నీళ్లు రాకపోవడంతో నీటి ఎద్దడిని గుర్తించిన సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 8 ,9 వార్డుల్లో మిషన్ భగీరథ వాటర్ రాని కారణంగా శాశ్వత పరిష్కారం కోసం నూతన పైప్ లైన్ ను ఏర్పాటు చేయడం కొరకు జెసిబి తో పైపులైను శుక్రవారం ప్రారంభించారు . గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పైపులైను వేయిస్తున్నానని అన్నారు. గ్రామంలో ఐదు సంవత్సరాల కాల పరిమితిలో ఒక్కొక్క పనిగా ప్రజలకు ఇచ్చిన హామీని నేవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు ,బెల్లం ప్రవీణ్ ,దొంగరి సోమయ్య , అనిల్ కుమార్, సత్యనారాయణ, హుస్సేన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయాలి

*మోతె డిసెంబర్ 27 ప్రభాత వార్త..*

జనగామ జిల్లా కేంద్రంలో ఈ నెల డిసెంబర్ 28, 29 తేదీల్లో నిర్వహించనున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం



చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి జి. వెంకటయ్య, జిల్లా కార్యదర్శి డి. లాలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో విద్యా సదస్సుకు సంబంధించిన గోడపత్రికను వారు ఆవిష్కరించారు. అనంతరం వారుమాట్లాడుతూ, ఈ రాష్ట్ర విద్యా సదస్సుకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సదస్సులో విద్యారంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి, ముఖ్యమైన తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామల్ల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య చంప్లా, మండల ఉపాధ్యక్షులు ఏలె సీనయ్య, మండల కోశాధికారి ధరావత్ శ్రీనివాస్, పూర్వ జిల్లా కార్యదర్శి బండి పాపిరెడ్డి, ఎఫ్‌డబ్ల్యూడబ్ల్యూ ఎఫ్ మండల కన్వీనర్ ఎం. యాదయ్య, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాకు నూరేళ్లు - ఘనంగా సిపిఐ శతాబ్ది వేడుకలు

**మర్రిగూడ డిసెంబర్ 26(ప్రభాతవార్త):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) స్థాపనకు నూరేళ్లు పూర్తయిన సందర్భంగా తమ్మడపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా శతాబ్ది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఎగరవేసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత గడ్డపై ఎర్రజెండా ఎగురుతూ నూరేళ్లు పూర్తి చేసుకోవడం గర్వకారణమని అన్నారు. కార్మికుల హక్కులు, పేదవాడికి కూడు-గూడు-గుడ్డ కల్పన, సమసమాజ నిర్మాణం, కుల-మత-వర్గ అసమానతల నిర్మూలన లక్ష్యంగా సిపిఐ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల వెంట నిలబడి,



ప్రజా సమస్యల కోసం లాఠీలు, తూటాలను ఎదుర్కొన్న చరిత్ర ఒక్క ఎర్రజెండాకే ఉందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం, మలిదశ తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమం వరకు సిపిఐ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. కార్మికులు, కర్షకుల హక్కులు, విద్య-వైద్యం-ఉపాధి కల్పన కోసం అహర్నిశలు పోరాటం చేసిన ఘన చరిత్ర సిపిఐదేనని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో మరింత ఉధృతమైన పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. సిపిఐ శతాబ్ది వేడుకల ముగింపు సభను జనవరి 18, 2025న ఖమ్మంలో 10 లక్షల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి "ఊరుకో బండి - ఇంటికో మనిషి - మనిషికో జెండా" నినాదంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, సానుభూతిపరులు కదలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ కార్యకర్తలు, నాయకులకు మిఠాయిలు తినిపించి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి జిల్లా బాలకృష్ణ, సహాయ కార్యదర్శి మొగిలి నరసింహ, సీనియర్ నాయకులు కొట్టం యాదయ్య, రాజయ్య, జిల్లా శేఖర్, పొన్నమ్మ, చెల్లం నరసింహ, బాలయ్య, వెంకటయ్య, జంగమ్మ, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# మలుపులు తిరుగుతున్న మదర్ డైరీ బాగోతం....

- **ఎన్డిడీపీకి అప్పగింత పక్కనపెట్టి చైర్మన్ రాజీనామాకు పట్టుబడుతున్న డైరెక్టర్లు...**
- **... 10 కోట్లకు నార్మల్ చైర్మన్ పదవి అమ్మకంకు సిద్ధం చేసిన ఎండి..**
- **.. ఏకాభిప్రాయానికి రాని డైరెక్టర్లు...**

**రాజాపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**

మదర్ డైరీ బాగోతం రోజురోజుకు మలుపులు తిరుగుతోంది. ప్రస్తుత చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డిని బలవంతంగా పదవి నుండి దింపి 10 కోట్ల రూపాయలకు చైర్మన్ పదవిని ఓ డైరెక్టర్ కు విక్రయించేందుకు కొందరు నార్మల్ డైరెక్టర్లు సిద్ధమయ్యారు. శుక్రవారం ప్రదన కార్యాలయం హయత్ నగర్ లోని మదర్ డైరీలో ఎండి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కుట్రకు పన్నాగం చేశారు. ఎన్డిడిపి ద్వారా మదర్ డైరీ సమస్యలు పరిష్కారంతోపాటు రైతుల ఎనిమిది బిల్లులు చెల్లింపు అవుతాయని ఇప్పటివరకు చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి డైరెక్టర్లు చెప్పిన మాటలు వట్టివేనని అర్థమయిపోయాయి. ఎండి కృష్ణ ఆధ్వర్యంలో కొందరు డైరెక్టర్లు మదర్ డైరీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చైర్మన్ ను పదవి నుండి దిగిపోయి అదే స్థానంలో కొత్త చైర్మన్ గా ఓ డైరెక్టర్ ను ఎన్నుకునేందుకు చేసిన ప్రణాళిక మరికొందరి డైరెక్టర్లతో బెడిసి కొట్టింది. 10 కోట్ల రూపాయలకు చైర్మన్ పదవిని కొనుక్కునేందుకు ఓ డైరెక్టర్ సిద్ధం కాగా తమకు లాభం చేకూరుతుందని కొందరు డైరెక్టర్లు మద్దతు ఇవ్వగా మరికొందరు వ్యతిరేకించారు. మదర్ డైరీ ని పీకల లోతు కష్టాలు నష్టాలలోకి దింపిన ప్రధాన సూత్రధారి ఎండి కృష్ణ ఈ తంతుకు కారకుడు అని తెలిసింది. ఎన్ డి డిపి కి అప్పగిస్తే తమ ఆటలు సాగవని ఎండి కృష్ణతోపాటు మరికొందరు డైరెక్టర్లు కొత్త చైర్మన్ విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఇదిలా ఉండగా జనవరి ఒకటవ తేదీ నుండి మరికొందరు రైతులు మదర్ డైరీ కి పాలు పోయకుండా ప్రైవేటు డైరీలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు పలుచోట్ల చైర్మన్లు హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయినప్పటికీ స్వలాభం స్వార్థం కోసం ఎండిడిపికి మదర్ డైరీ ని అప్పగించకుండా చేస్తున్న నాటకాలను గమనిస్తున్నట్టు పాడి రైతులు తెలిపారు. ఏది ఏమైనా పాడి రైతులను మోసం చేసే కార్యకలాపాలను ఎండి కృష్ణ కొనసాగిస్తున్నట్లు మరోసారి బహిర్గతమైంది. ఇప్పటికైనా పాలకవర్గం ఏకాభిప్రాయ నిర్ణయంతో ఎన్డిడిపికి మదర్ డైరీ ని అప్పగించి కష్టాల కడలి నుండి బయటకు తీసుకురావాలని పాడి రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అనంతగిరి డిసెంబర్ 26 ప్రభాత వార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో సిపిఐ కార్యదర్శి ఎ రసాని రవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు భారతదేశంలో 1925 ఆవిర్భవించి దేశ స్వతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రం కోసం దేశంలో ఉన్న కార్మికులు కర్షకులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తెలిపారు. నాటి నుండి నేటి వరకు పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అనేక పోరాట రూపకల్పన చేసింది సిపిఐ అని అన్నారు. ఈనాటికీ 100వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించడం ఒక్క సీపీఐకే దక్కుతుందని తెలిపారు. ప్రజల యొక్క సమస్యలను పోరాటాల ద్వారా సల్ఫీ విజయాలను తెస్తోందని ప్రజల సమస్యలను



ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కరించే దిశగా ఎన్నో పోరాటాలు చేసి ప్రజలకు న్యాయం చేకూర్చడం ఒక సిపిఐ కు మాత్రమే దక్కుతుందన్నారు. సిపిఐ పేదల కోసం, భూముల కోసం, భుక్తి విముక్తి కోసం, పోరాటాలు చేసి కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం త్యాగాలను చేసిన పార్టీ మన సిపిఐ పార్టీ అని తెలిపారు. 2026 జనవరి 18న ఖమ్మంలో జరిగే జాతీయస్థాయి సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగభద్రం, మండల యువజన సంఘం అధ్యక్షులు దేగ వీరయ్య, శాంతినగర్ అనంతగిరి గ్రామ శాఖ కార్యదర్శి శాంతినగర్ నూతన సర్పంచ్ ఉమా, ఉప సర్పంచ్ స్వాతి వార్డు సభ్యురాలు స్నేహ, వార్డు సభ్యులు నరేష్ వెంకటేశ్వర్లు పార్టీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ.కొండపైన భక్తుల కిట్టకిట్ట.

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో భక్తుల సందడి నెలకొంది. వరుసగా సెలవులు ఉండడంతో శుక్రవారం భక్తుల రాకతో యాదగిరి క్షేత్రం కనులపండుగగా వేదజిల్లింది. రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో




తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు నిండిపోయాయి. కొండకింద లక్ష్మీ పుష్కరిణి, అన్నదాన సత్రం, కళ్యాణకట్ట, పార్కింగ్ ఏరియా, కొండపైన బస్ స్టేషన్, ప్రసాద క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. భక్తుల సందడితో స్వామివారి ప్రత్యేక దర్శనానికి గంట సమయం, ధర్మదర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. కొండపైన అనుబంధ ఆలయమైన శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. నిత్య కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



### సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి సన్మానం



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26 ప్రభాత వా**

ముఖ్యమంత్రి సలహాదారు లు వేం నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నరేందర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తుందని, రాష్ట్రం మరింత ప్రగతి పథంలో పయనించనుందని ఆశా భావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. నరేందర్ రెడ్డి ని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు నెట్టు శ్రీకాంత్, కరెంటోతు గోపి పాల్గొన్నారు

### త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర ఎర్రజెండాది:



**చౌటుప్పల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ వంద వసంతాల ముగింపు ఉత్సవాలను శుక్రవారం చౌటుప్పల్ పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. సిపిఐ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని, నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. గత 100 సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు వచ్చిన ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలు భాగంగా జనవరి 18వ తేదీ న ఖమ్మం జిల్లా కేంద్రంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ బహిరంగ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, మేధావులు, పాల్గొని ఈ యొక్క బహిరంగ సభ ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, కొండూరు వెంకటేష్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, దాసరి మనోహర్, నీల బిక్షపతి, బోయ మంకులు, దాసరి కృష్ణ, , బెదరకోట యాదయ్య, ఉబ్బు దర్శన్, తదితరులు పాల్గొన్నారు.



## డీసీసీ అధ్యక్షుడిని కలిసిన సర్పంచ్ సన్మానం

-అభినందనలతో పరస్పర శుభాకాంక్షలు.



**అడ్డగూడూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గుడిపాటి నర్సయ్యను టీపీసీసీ రాష్ట్ర నాయకులు చెడే మహేందర్, కంచనపల్లి గ్రామ సర్పంచ్ చెడే అంబేద్కర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గుడిపాటి నర్సయ్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కంచనపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన చెడే అంబేద్కర్ ను డిసిసి అధ్యక్షులు అభినందిస్తూ ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.

## ముదిరాజ్ సర్పంచుల సన్మాన సభను విజయవంతం చేయాలి

భువనగిరి రూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు ఈ నెల 30న హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న సన్మాన సభను జయప్రదం చేయాలని ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు పిట్టల అశోక్, పిట్టల బాలరాజు, గుర్రాల శివ నాగేందర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి క్లబ్ ఆవరణలో సన్మాన సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ లు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కుక్కదువు సోమయ్య, సాదు విజయకుమార్, ఉడుత భాస్కర్, ఎనబోయిన జాంగిర్, బోయిని బాలయ్య, చాగంటి నరసింహ, బిస్కుంట సత్యనారాయణ, దిడ్డికాడి భగత్, గుర్రాల మల్లేష్, డొప్ప వెంకటేష్, జిన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ జీఓ-252 సవరించాలి

### ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి

### నకిరేకల్ నియోజకవర్గ టీఈఎంజేయూ అధ్యక్షుడు కొల్లోజు శ్రీకాంత్



**చిట్యాల రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ జారీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీఓ 252ను వెంటనే సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని నకిరేకల్ నియోజక వర్గ టీఈఎంజేయూ అధ్యక్షుడు కొల్లోజు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ-252ను తక్షణమే ఉపసంహరించి జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టుల న్యాయమైన హక్కుల సాధనకోసం టీయూడబ్ల్యూజే (హెచ్-143) ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాకు జిల్లాలోని జర్నలిస్టులందరూ పెద్దసంఖ్యలో పాల్గొని ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ కి తగిన గుణపాఠం చెప్పాలి

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లు, రైతులకు మరియు దేశానికి తీవ్ర హానికరమైన విద్యుత్ సవరణ చట్టాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని, అలాగే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా నిధుల్లో కోత విధించిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య ఆరోపించారు. మోడీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు తగిన గుణపాఠం చెప్పాలని కార్మికులు, ప్రజలు ఉద్యమాలకు సిద్ధమవాలని ఆయన పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతు బజార్ వద్ద కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్. వీరయ్య మాట్లాడుతూ, కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు కేంద్ర ప్రభుత్వం నవంబర్ 21న నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. మరోవైపు విద్యుత్ సవరణ పేరుతో బిల్లు తీసుకురావడం వల్ల రైతులు సబ్సిడీలు పొందే అవకాశాలు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, దాని పేరును విభీజీ రామ్ జీ పేరుతో మార్చిన కేంద్ర ప్రభుత్వం, గతంలో 90 శాతం నిధులు కేటాయించిన ఉపాధి హామీ పథకానికి ప్రస్తుతం కేవలం 60 శాతం మాత్రమే నిధులు కేటాయిస్తూ, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపుతోందని విమర్శించారు. ఇది ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా ఎత్తివేయడానికి బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమేనని అన్నారు. భీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలకు వెసులుబాటు కల్పిస్తూ సబ్కా భీమాసబీ రక్ష పేరుతో తీసుకువచ్చిన భీమా చట్టాల బిల్లులు ఉద్యోగులు, లబ్ధిదారులకు తీవ్రంగా నష్టదాయకమని, అవి కేవలం కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. అలాగే ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి అయ్యే న్యూక్లియర్ రంగాన్ని ప్రైవేటుపరం చేయాలనే కుట్రలో భాగంగానే న్యూక్లియర్ సేఫ్టీ, అకౌంటబిలిటీ అండ్సార్వ భౌమాధికారం పేరుతో బిల్లు తీసుకువచ్చారని ఆరోపించారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, ఉద్యోగులు, పేద ప్రజలపై ఏకకాలంలో దాడి చేస్తోందని పేర్కొన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన ఉద్యమాన్ని నిర్మించేందుకు ప్రజా సంఘాలు సమయత్తమవుతున్నాయని తెలిపారు. అందులో భాగంగా జనవరి 19న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కార్మిక, కర్షక ఐక్యత ర్యాలీలో కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నరసింహా, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటి రెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, ప్రజా సంఘాల నాయకులు దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, యండి పాషా, సిరిపంగి స్వామి, మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, బొలగాని జయరాములు, గణపతి రెడ్డి, కోట రామ చంద్రారెడ్డి, మద్దెల రాజయ్య, రాగీరు కృష్ణయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, గంగాదేవి సైదులు, ఎంఏ ఎక్బాల్, గడ్డం వెంకటేష్, బల్గురి అంజయ్య, వనం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలి

బీబీనగర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:



భువనగిరి పోచంపల్లి రూట్లలో విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలని బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ కోరారు .శుక్రవారం రాఘవపురం బీఆర్ఎస్వి పార్టీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని రహీంఖాన్ గూడెం, రాఘవపురం, రుద్రవెల్లి పోచంపల్లి మండలంలోని గ్రామాలైన జూలూరు, కప్రాయిపల్లి, ముక్తాపూర్, పిలాయిపల్లి, మోహర్ నగర్, భీమనపల్లి, రేవనపల్లి, దోతి గూడెం. వివిధ గ్రామాల నుండి వందలాదిమంది విద్యార్థులు భువనగిరి, హైదరాబాద్ కు లాంటి పట్టణ ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ గ్రామాల నుండి చాలామంది ప్రజల ఉద్యోగుల కొరకు పలు రకాల వ్యాపార కొరకు భువనగిరి పోచంపల్లి, హైదరాబాద్ పట్టణాలకు ప్రయాణం చేస్తున్నారని, ప్రత్యేకంగా ఉదయం సాయంత్రం సమయంలో బస్సులు చాలా అరుదుగా ఉండడంతో విద్యార్థులు ఉద్యోగులు సమయానికి గమ్య స్థానానికి చేరుకోలేకపోతున్నారుని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లాలంటే గంటల తరబడి బస్ స్టాప్ లలో వెయిటింగ్ చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల పాఠశాల, కళాశాలల సమయానికి అనుగుణంగా బస్సులు నడవడం లేదని అన్నారు. జిల్లాలో స్టేజీల వద్ద విద్యార్థులు ఉన్నప్పటికీ కొంతమంది డ్రైవరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు విద్యార్థులను చూడగానే బస్సులను ఆపకుండా వెళ్తున్నారని అన్నారు. స్టేజీల వద్ద బస్సులు నిలపక పోవడంతో విద్యార్థులు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు హాజరు కాలేకపోతున్నారని దీంతో చదువులో వెనుకబడి పోతున్నారన్నారు. బస్సులో కొరత వల్ల విద్యార్థులు ఆటోలలో ప్రయాణం చేస్తే సమయం వృథా అవడమే కాకుండా ప్రమాదల బారిన పడుతున్నారని తెలిపారు. చాలామంది విద్యార్థులు ఉదయం 6:30 గంటలకు ఇంటి నుండి బయలుదేరితే బస్సుల కొరత వల్ల తిరిగి రాత్రి 9 గంటల వరకు ఇండ్లలకు చేరుకోవడం లేదని తెలిపారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తక్షణమే సమస్యను పరిష్కరించి భువనగిరి పోచంపల్లి రూట్లలో తగిన విధంగా విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీసీ మండల అధ్యక్షులు సుర్వి జంగయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుయ్యకిషోర్ గౌడ్, సుర్వి బసవరాజు గౌడ్, రాగి జగదీష్, అంబటి పరుశురాం, దొంతి రెడ్డి సత్తిరెడ్డి, బండారి ఆనంద్ గౌడ్, జక్కి నరసింహ్మా, ములగర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువులపై దాడులను వ్యతిరేకిస్తూ ర్యాలీ

భువనగిరి రూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త:

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడిని వ్యతిరేకిస్తూ భువనగిరి పట్టణ కేంద్రంలో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన, పాత బస్టాండ్ నుండి జగదేవపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రాంత సహకార్యదర్శి తోట భాను ప్రసాద్ మాట్లాడుతూ 1971లో పాకిస్థాన్ చేతిలో దాడులకు గురవుతున్న సమయంలో భారతదేశం బాంగ్లాదేశ్ కు స్వాతంత్రం ఇప్పించిందని అటువంటివారు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్టుగా వ్యవహరిస్తున్నారని దీనికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గీస ఆనంద్, ఉపాధ్యక్షులు పసునూరి మనోహర్ ఉపాధ్యక్షులు సుక్కల శ్రీశైలం యాదవ్, మాతృ శక్తి జిల్లా అధ్యక్షురాలు అరుణ జ్యోతి, కోశాధికారి చామ రవీందర్, సహకార కార్యదర్శి గరిశే శేఖర్, లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేర్ వేణు, ఆకుల అనిల్, పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్. వల్లబోజు సతీష్ రెడ్డబోయిన బాలరాజు బజరంగ్దళ్ మేకల భాను పొన్నాల వినయ్ అవినాష్ మయూర్ దుర్గా వాహిని ప్రణీత సంధ్య శ్రీంజన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, పోతంశెట్టి రవీందర్, నర్ల నర్సింగరావు, పడమటి జగన్మోహన్ రెడ్డి, చంద మహేందర్ గుప్తా, జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, గణేష్ ఉత్సవ సమితి రత్నపురం శ్రీశైలం, హిందుత్వవాదులు భారీ పాల్గొన్నారు.



# అరిగోసలుఇంకెన్నాళ్లు

**పాడి రైతులకు తప్పని బిల్లుల తిప్పలు**

**గణనీయంగా పడిపోతున్న పాల సేకరణ**

**ఆర్థిక సంక్షోభంలో మదర్ డైరీ**

**కరువైన ప్రభుత్వ కనికరం**

**ప్రశ్నార్థకంగా మారిన పాడి రైతుల మనుగడ**

**విసిగి వేసారి ప్రైవేటు డైరీ ఆశ్రయిస్తున్న రైతులు**

**ప్రైవేటు వ్యక్తి చేతిలో మార్కెటింగ్**

**ఆస్తుల అమ్మకమే ఏకైక శరణ్యం**

**దయనీయ స్థితిలో కార్మికులు**

**ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి 100 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది తొలగింపుబిల్లుల కోసం తిరగబడుతున్న పాడి రైతులు**

**రాజీనామా చేస్తున్న పాలకవర్గం సభ్యులు**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

పాడి రైతుల పాలిట మదర్ డైరీ ఒకప్పుడు ఆశాజ్యోతి. నేడు అదే సంస్థ రైతులను అరిగోసల బాట పట్టిస్తోంది. పాల సరఫరా చేసినా నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో పాడి రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొంది. బిల్లుల కోసం తిరగడం రైతులకు తప్పని పరిస్థితిగా మారింది. మదర్ డైరీ పరిధిలో 24 పాల శీతలీకరణ కేంద్రాలు ,435 సొసైటీలు కొనసాగుతున్నాయి .గత సంవత్సరం ఇదే సీజన్ లో పాడి రైతుల నుంచి లక్ష లీటర్ల పాలను సేకరిస్తే ప్రస్తుతం వాటి సంఖ్య 20 వేలలీటర్లకు పడిపోయింది. డైరీ నిర్వహణ ఆర్థిక సంక్షోభాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ఇటీవల సుమారుగా 100 మంది ఔట్సోర్సింగ్ సిబ్బందిని తొలగించారు. మదర్ డైరీ ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని 30 ఎకరాల భూములను అమ్మడమే తమ ముందున్న ఏకైక పరిష్కార మార్గం అని భావించిన పాలకవర్గ సభ్యులు తీర్మానం చేసినప్పటికీ కొంతమంది పాలకవర్గ సభ్యులు విభేదిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రస్తుతం భూముల అమ్మకాలపై న్యాయస్థానం స్టే విధించినట్లు తెలుస్తుంది. దీనికి అంతటికి ప్రధాన కారణం దుబార ఖర్చులు చేయడంతోపాటు పాడి రైతుల శ్రేయస్సును దృష్టి లో పెట్టుకొని మార్కెటింగ్ వ్యవస్థను బలవంతం చేయకుండా ప్రైవేటు వ్యక్తి చేతిలోనే బందిఖాన చేయడమేనని పాడి రైతులు దుమ్మెత్తి పోస్తున్నారు.బకాయిల భారంతో కుంగుతున్న రైతులు....గత కొన్ని నెలలుగా పాల బిల్లులు బకాయిలుగా ఉన్నాయి. ఒక్కో రైతుకు రూ.30 వేల నుంచి లక్షల రూపాయల వరకు చెల్లింపులు నిలిచిపోయాయి. ఇప్పటివరకు ఎనిమిది పాల బిల్లుల బకాయిలు చెల్లింపులు నిలిచిపోయాయి .పశువుల మేత, మందులు, కార్మిక ఖర్చులు పెరిగిపోతుండగా.. ఆదాయం అందకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారు. ప్రస్తుతం పాడి రైతులకు సుమారుగా 20 కోట్ల పైచిలుకు బిల్లులు చెల్లించాల్సి ఉన్నట్లు తెలుస్తుంది.గణనీయంగా పడిపోతున్న పాల సేకరణ....బిల్లుల బకాయిల ప్రభావం పాల సేకరణపై తీవ్రంగా పడింది. మదర్ డైరీకి వచ్చే పాల పరిమాణం గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. రైతుల నమ్మకం కోల్పోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని క్షేత్రస్థాయి వర్గాలు చెబుతున్నాయి. పాల సేకరణ తగ్గడంతో డైరీ ఆదాయంలోనూ భారీ లోటు ఏర్పడింది.ఆర్థిక సంక్షోభంలో మదర్ డైరీపాల సేకరణ తగ్గుదల, మార్కెటింగ్ లోపాలు, ఆర్థిక నిర్వహణ వైఫల్యాలతో మదర్ డైరీ తీవ్ర సంక్షోభంలోకి జారింది. ఖర్చులు తగ్గించుకునే పేరుతో తీసుకుంటున్న నిర్ణయాలు రైతులు, కార్మికులపై భారంగా మారుతున్నాయి.ప్రభుత్వ కనికరం కరువు...పాడి రంగానికి మద్దతు ఇస్తామని ప్రభ్నుత్వ ప్రకటనలు చేస్తున్నప్పటికీ, మదర్ డైరీ సంక్షోభంపై మాత్రం స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. తక్షణ ఆర్థిక సాయం, బకాయిల చెల్లింపులపై ప్రభుత్వం మోనం పాటించడం రైతుల్లో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తోంది. ఈ నిరక్ష్యమ్లే పాడి రైతుల మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తోంది...ప్రైవేటు డైరీల వైపు రైతుల వలస...విసిగి వేసారిన రైతులు మదర్ డైరీని వదిలి ప్రైవేటు డైరీలను ఆశ్రయిస్తున్నారు. అయితే అక్కడ పాల మార్కెటింగ్ పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఉండటంతో ధరలపై రైతులకు భద్రత లేకుండా పోతోంది. అయినప్పటికీ బిల్లులు ఆలస్యం అవుతాయన్న భయం లేకుండా ఉండేందుకే ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారని రైతులు చెబుతున్నారు.ఆస్తుల అమ్మకమే ఏకైక శరణ్యం...బిల్లులు రాక, అప్పులు పెరిగిపోవడంతో కొందరు రైతులు పశువులను అమ్ముకోవడం, మరికొందరు భూములు, బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టడం లేదా విక్రయించడం వంటి దుస్థితికి చేరుకున్నారు. పాడి రంగంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల్లో భవిష్యత్తుపై తీవ్రమైన అనిశ్చితి నెలకొంది.దయనీయ స్థితిలో కార్మికులు...ఆర్థిక భారాన్ని తగ్గించుకునే క్రమంలో మదర్ డైరీ సుమారు 100 మంది ఔట్సోర్సింగ్ సిబ్బందిని తొలగించింది. ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులు కుటుంబ పోషణకు దారి లేక ఆందోళనలో ఉన్నారు. ఈ నిర్ణయంపై కార్మిక సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.పాలకవర్గంలో రాజీనామాలు..డైరీ నిర్వహణపై అసంతృప్తితో కొంతమంది పాలకవర్గం సభ్యులు రాజీనామా చేయడం సంస్థలోని అంతర్గత సంక్షోభాన్ని బహిర్గతం చేసింది. సమస్యల పరిష్కారంలో పూర్తిస్థాయి వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్న విమర్శలు బలపడుతున్నాయి. ఇప్పటికే బకాయి పాల బిల్లులు చెల్లించాలని పాడి రైతులతో పాటు పాల సంఘాల చైర్మన్ ల నుంచి ఒత్తిడి ఎదురవుతున్న తరుణంలో మదర్ డైరెక్టర్ బి .నరేందర్ రెడ్డి ఏకంగా తన రాజీనామా లేఖను మదర్ డైరీ మేనేజింగ్ డైరెక్టర్ కు అందజేశారు. ఇదే బాటలో మరి కొంతమంది డైరెక్టర్లు ఉన్నట్లు సమాచారం.చేయి దాటితే ప్రతిఘటన తప్పదా?పరిస్థితి ఇలాగే కొనసాగితే పాడి రైతులు, కార్మికులు అధికార పక్షానికి ఎదురుగా నిలబడి ఉద్యమ బాట పట్టే అవకాశం ఉందని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా జోక్యం చేసుకుని బకాయిలు చెల్లించడం, మదర్ డైరీని ఆదుకునే చర్యలు చేపట్టకపోతే ఈ సంక్షోభం రాజకీయ ప్రతిఘటనగా మారే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఆర్థిక సంక్షోభానికి పాలకులే కారణం...విజయ డైయిరీపై కన్నతల్లి ప్రేమాపిస్తూ మదర్ డైయిరీపై సవతి తల్లి ప్రేమనుఒలకబోస్తున్నారని ఉమ్మడి నల్లగొండ రంగారెడ్డి జిల్లాల మదర్డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్ ఆరోపించారు. పాడి రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలతో నేడు మదర్ డైరీ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .మదర్ డైయిరీ పాలకుల అసమర్ధత,చేతగాని తన వల్ల మూడు దశాబ్దాలుగా యాదాద్రి పుణ్యక్షేత్రానికినెయ్యి సరఫరా చేస్తున్నప్పటికీ, డైయిరీని ఆర్థికంగాదెబ్బతీసేందుకు నెయ్యి సరఫరా నిలిపి వేశారని ఆరోపించారు. మదర్ డైరీ నుంచి గత కొంతకాలంగా ఐసిడిఎస్ కేంద్రాలకు వసతి గృహాల విద్యార్థులకు పాల సరఫరాతో పాటు పుణ్యక్షేత్రలకు నెయ్యి సరఫరా జరిగేదని, ఇటీవల వీటిఅన్నింటిని మదర్ డైరీ నుంచి తొలగించి విజయ డైరీ నుంచి సరఫరా చేస్తుండడంతో నేడు మదర్ డైరీ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా మారిందని ఆయన ఆరోపించారు.



## కొమ్మాల-బోడబండ ప్రధాన రహదారి బురదమయం..

*తుంగతుర్తి . డిసెంబర్ 26. ప్రభాతవా*

ప్రజలకు తీవ్ర ఇబ్బందులుకొమ్మాల గ్రామం నుంచి బోడబండ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి కుమ్మరివారి కుంట సమీపంలో అలుగు మీదుగా వెళ్లే భాగం పూర్తిగా బురదతో నిండిపోయి ప్రయాణానికి తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో రహదారి అధ్వాన్న స్థితికి చేరిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ



రహదారి మీదుగా ప్రతిరోజూ వందలాది మంది రైతులు, రైతు కూలీలు తమ పొలాలకు వెళ్లడం, అలాగే రెండు గ్రామాల మధ్య గ్రామస్తుల రాకపోకలు కొనసాగుతుంటాయి. అయితే ప్రస్తుతం రహదారి బురదమయంగా మారడంతో పొలాల నుంచి పండిన ధాన్యాన్ని తరలించటం కూడా అత్యంత కష్టసాధ్యంగా మారిందని రైతులు వాపోతున్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు బురదలో చిక్కుకుపోతున్నాయని, పలువురు జారిపడి గాయపడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు తెలిపారు. గ్రామాలను కలిపే కీలక రహదారి అయినప్పటికీ సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.తక్షణమే రహదారిలోని బురదను తొలగించి, శాశ్వత పరిష్కారంగా ఒక మంచి కల్వర్టు నిర్మించి ప్రయాణ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## ఉప ముఖ్యమంత్రి, మంత్రిని కలిసిన డిసిసి అధ్యక్షు డుగుడిపాటి నరసయ్య

*తుంగతుర్తి. డిసెంబర్ 26. ప్రభాతవా*

హైదరాబాదులోని ప్రజాభవన్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్



కుమార్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సయ్య ఉప ముఖ్యమంత్రి, మంత్రికి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియామకమైన నర్సయ్యకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సర్పంచ్ చొరవతో గ్రామంలోనే పింఛన్ల పంపిణీ

*మోతె డిసెంబర్ 26 ప్రభాత వార్త..*

మోతె మండలము లోని కొత్తగూడెం గ్రామ సర్పంచి గడ్డికొప్పుల శేషిరెడ్డి చొరవతో గ్రామానికి చెందిన పింఛనుదారుల సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలోని సుమారు 50 మంది పింఛనుదారులు పింఛన్లు పొందేందుకు పక్కనే ఉన్న మామిళ్లగూడెం పోస్టాఫీసుకు సుమారు 1.5 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది.ఈ ఇబ్బందిని గమనించిన సర్పంచ్ శేషిరెడ్డి, పోస్టల్ అధికారులను కోరగా, ఆయన విజ్ఞప్తికి స్పందించిన బీపీఎం షాహిన్ శుక్రవారం కొత్తగూడెం గ్రామానికి వచ్చి పింఛన్లను పంపిణీ చేశారు. దీంతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతు పింఛనుదారులు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామంలోనే పింఛన్ల పంపిణీ జరగడంతో తమకు ఎంతో ఊరట కలిగిందని లబ్ధిదారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచికి, పోస్టల్ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## యూరియా స్లాట్ కోసం అష్టకష్టాలు

మర్రిగూడ డిసెంబర్ 26 ప్రభాతం



ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కొత్త ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ రైతులకు ఇబ్బందిగా మారింది. యూరియా కొనుగోలుకు తప్పనిసరిగా స్లాట్ బుక్ చేయాలనే నిబంధనతో చాలా మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మర్రిగూడ మండలంలోని గ్రోమోర్ సెంటర్ వద్ద యూరియా కోసం వచ్చిన పలువురు రైతులకు స్లాట్ ఎలా బుక్ చేసుకోవాలో తెలియక అయోమయానికి గురయ్యారు. మొబైల్ యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడంతో కొందరు రైతులు యూరియా పొందలేక వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేకంగా వృద్ధ రైతులు, స్మార్ట్ ఫోన్ వినియోగం తెలియని అన్నదాతలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ పనులు అత్యవసరంగా ఉండగా, సాంకేతిక సమస్యల కారణంగా యూరియా అందక పంటలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి, గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, స్లాట్ బుకింగ్ విధానంపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు. అవసరమైతే కేంద్రాల వద్ద సహాయక సిబ్బందిని ఏర్పాటు చేసి రైతులకు తక్షణ సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాంరెడ్డిపల్లిలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం

మర్రిగూడ డిసెంబర్ 26ప్రభాతవా



మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో కొంతకాలంగా నిలిచిపోయిన అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ లవంగి నరసింహ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. గ్రామంలోని మురుగునీటి గుంటలను పూడ్చించి, కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యగా బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజారోగ్య పరిరక్షణకు పంచాయతీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. గ్రామస్తులు సర్పంచ్ తీసుకున్న చర్యలను అభినందించారు.

## ఎరుగండ్లపల్లిలో దోమల నివారణ చర్యలు




మర్రిగూడ డిసెంబర్ 26 ప్రభాతవా

ఎరుగండ్లపల్లిగ్రామంలో దోమల నివారణ కోసం వీధి వీధికి దోమల మందు స్ప్రేయింగ్ కార్యక్రమం చేపట్టారు. గ్రామ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వల్లాముల సంతోష్ యాదవ్ స్వయంగా కార్యక్రమ స్థలంలో ఉండి దోమల మందు స్ప్రే చేయించి పర్యవేక్షించారు. దోమల వల్ల వ్యాపించే వ్యాధులు నివారించేందుకు ప్రతి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు ఆయన సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు నిరంతరం కొనసాగుతాయని సర్పంచ్ సంతోష్ యాదవ్ తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ సంతోష్

మర్రిగూడ డిసెంబర్ 26 ప్రభాత వా



ఎరుగండ్లపల్లి గ్రామం వివాహ వేడుకలో గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో సర్పంచ్ సంతోష్ యాదవ్ ఆప్యాయంగా మాట్లాడి, వివాహ వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## కేయు ఫార్మసీ గోల్డెన్ జూబ్లీ ముగింపు సమావేశాలకు విస్తృత ఏర్పాట్లు

ఎడ్యుకేషన్ కేయు, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

ఈ నెల27 - 28 తేదీలల్లో హనుమకొండ బాలసముద్రం లోని కాళోజీ కళాక్షేత్రం లో జరుగనున్న కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల గోల్డెన్ జుబ్లీ ముగింపు సమావేశాలకు విస్తృత ఏర్పాట్లు చేసినట్టు ఆర్గనైజింగ్ కమిటీ గౌరవ చైర్మన్ ఆచార్య వి. మల్లారెడ్డి, చైర్మన్ ఆచార్య వి.కిషన్, కళాశాల పూర్వ విద్యార్థి, అమెరికా సంయుక్త రాష్ట్రాల నివాసి, ప్రవాస భారతీయుడు కన్వీనర్ డాక్టర్ సాంబా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యక్షురాలు ఆచార్య జే.కృష్ణవేణి, డీన్, కన్వీనర్ ఆచార్య గాదె సమ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎన్. ప్రసాద్, వైస్ చైర్మన్ ఆచార్య వై. నరసింహ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ బి.నాగరాజు, సంయుక్త కార్యదర్శులు డాక్టర్ షాయేద, డాక్టర్ స్వరూప రాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమానికి అమెరికా సంయుక్త రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి ఫార్మసీ కళాశాలలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ పూర్తి చేసిన వెయ్యికి పైగా పూర్వ విద్యార్థులు హాజరుకానున్నారు. అదేవిధంగా వంద మందికి పైగా ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, పూర్వపు వైస్ ఛాన్సలర్లు,



రిజిస్ట్రార్లు, అధికారులు, ఫార్మసీ విభాగ ఆచార్యులు పాల్గొననుండగా, మొత్తం వేయి మందికి పైగా హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమ వివరాలు..: ఈ నెల27 (శనివారం) ఉదయం 8.00 - 9.00 గంటల వరకు రిజిస్ట్రేషన్, 9.30 - 11.30 గంటల వరకు సమావేశ ప్రారంభ కార్యక్రమాలు, 11.30 - 12.30 గంటల వరకు విశ్రాంత ఆచార్యులు, ఉద్యోగులకు సన్మానం, మధ్యాహ్నం 1.00 - 2.00 గంటల వరకు మధ్యాహ్న భోజనం, 2.00 - 4.30 గంటల వరకు వివిధ బ్యాచ్‌ల పరిచయ కార్యక్రమం, 4.30 - 5.00 గంటల వరకు పూర్వ విద్యార్థులతో ఫోటో సెషన్, 5.00 - 5.30 గంటల వరకు టీ విరామం, 5.30 - 7.30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి 7.30 - 8.30 గంటల వరకు విందు భోజనం, డిసెంబర్ 28 (ఆదివారం), 8.00 - 9.00 గంటల వరకు అల్పాహారం, 9.30 - మధ్యాహ్నం 12.30 గంటల వరకు పూర్వ విద్యార్థుల సమావేశం, 12.30 - 1.30 గంటల వరకు ముగింపు సమావేశం, భోజనం అనంతరం మధ్యాహ్నం 3.00 - 4.00 గంటల వరకు పూర్వ విద్యార్థుల కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ సందర్శన, 4.00 - 5.00 గంటల వరకు కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో వైస్ ఛాన్సలర్ తో తేనేటి విందు. ఈ గోల్డెన్ జూబిలీ ముగింపు సమావేశాలకు యూనివర్సిటీ విద్యార్థులు, పరిశోధకులు, బోధనా బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్గనైజింగ్ కమిటీ గౌరవ చైర్మన్ ఆచార్య వి. మల్లారెడ్డి, చైర్మన్ ఆచార్య వి.కిషన్, కళాశాల పూర్వ విద్యార్థి, అమెరికా సంయుక్త రాష్ట్రాల నివాసి, ప్రవాస భారతీయుడు కన్వీనర్ డాక్టర్ సాంబా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యక్షురాలు ఆచార్య జే.కృష్ణవేణి, డీన్, కన్వీనర్ ఆచార్య గాదె సమ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎన్. ప్రసాద్, వైస్ చైర్మన్ ఆచార్య వై. నరసింహ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ బి.నాగరాజు, సంయుక్త కార్యదర్శులు డాక్టర్ షాయేద, డాక్టర్ స్వరూప రాణి ప్రకటనలో తెలిపారు.

## సర్పంచ్‌లకు సవాలుగా మారిన సమస్యలు

### -గ్రామపంచాయతీల్లో నిధుల లేమి

నల్లబెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలని పల్లె ప్రగతే దేశ పురోగతని నాయకులు పేర్కొన్నప్పటికీ గ్రామపంచాయతీల్లో అభివృద్ధికి సరిపడ నిధులు లేకపోవడంతో ఇటీవల గెలుపొందిన సర్పంచ్‌లకు సమస్యలు సవాలుగా మారడంతో పాటు స్వాగతం పలికాయి. మండలంలోని మొత్తం 29 గ్రామపంచాయతీలు ఉండగా గత రెండున్నర సంవత్సరాల కాలం నుండి సర్పంచ్‌లు లేకపోవడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగింది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా విడుదల చేయాల్సిన గ్రామపంచాయతీలకు నిధులు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురై పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం పెను భారంగా మారింది. రోజు వారి ఉద్యోగులుగా పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందికి నెల నెల తరబడి జీతం ఇవ్వలేని పరిస్థితిలో గ్రామ పంచాయతీలు ఉండటం బాదాకరమని పలువురు ఆవేదన వ్యక్తం



చేశారు.

-సవాలుగా మారిన సమస్యలు....

ఇటీవల స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడంతో గెలుపొందిన సర్పంచ్‌లు ఇటీవల కొలువుదీరారు. బాధ్యతలు చేపట్టిన సర్పంచులకు గ్రామాలలోని మౌలిక వసతులైన సమస్యలతో పాటు డ్రైనేజీ వ్యవస్థ అంతర్గత రోడ్ల పటిష్టతకు సంబంధించిన సమస్యలు సవాలుగా మారి వారికి స్వాగతం పలికాయి.మరోపక్క పరిశుద్ధ్య కార్యక్రమాల సమస్య సైతం స్వాగతం పలికింది. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి రావాల్సిన గ్రామపంచాయితీ నిధులు సకాలంలో విడుదల కాకపోవడం విధితమే. ఇది ఇలా ఉండగా కొత్తగా కొలువుదీరిన సర్పంచులకు గ్రామ పంచాయితీ నిధులకు సంబంధించిన సమస్యలు ఎదురైయ్యే విధంగా పంచాయితీలలో నిధులలేమి కొనసాగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయితీలకు సంబంధించిన నిధులను వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా విడుదల చేయడంతో పాటు సర్పంచులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూడాలని నూతన సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

-వేతనాల చెల్లింపు ఎలా...

గత నాలుగు నెలల నుండి గ్రామపంచాయితీలలో పని చేస్తున్న తాత్కాలిక సిబ్బందికి జీతాలు రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ చెప్పకనే వారి బాధలను చెప్పుకుంటున్నారు. దీంతో పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలతో పాటు ప్రస్తుతం జరుగుతున్న నెల జీతాలు(వేతనాలు) ఎలా చెల్లించాలని సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే నేరుగా గ్రామపంచాయితీలకు సంబంధించిన నిధులను విడుదల చేస్తేనే తప్ప గ్రామపంచాయితీల అభివృద్ధికి మనుగడ కొనసాగాలేని ప్రమాదంలో ఉన్నాయని పలువురు పేర్కొన్నారు.

## జనావాసాల నుండి రెడీమిక్స్ కర్మాగారాన్ని తొలగించాలి

### -కాంగ్రెస్ పార్టీ ధర్నా

నల్లబెల్లి డిసెంబర్ 26,ప్రభాతవార్త

జనావాసాల్లో అనుమతులు లేకుండా నిర్మించిన సిమెంట్ రెడీ మిక్స్ కర్మగారాన్ని వెంటనే సంబంధిత శాఖ తొలగించాలని డిమాండ్ చేస్తూ నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ మాట్లాడుతూ.. కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న బాలికలకు ఈ రెడీ మిక్స్ కర్మాగారం వల్ల వచ్చే దూలి తో అనారోగ్యం పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి కూతవేటు దూరంలో ఈ కర్మాగారం ఉండడంతో దేవాలయానికి వచ్చే భక్తులకు కర్మాగారం నుండి వచ్చే వ్యర్థమైన ధూళితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. మరోపక్క చుట్టుపక్కల ఉన్న జనావాసాలకు సైతం ఈ రెడిమిక్స్ కర్మాగారం నుండి వచ్చే దూళి నుండి తీవ్ర అనారోగ్య ఇబ్బందులు ఎదురైనా పట్టించుకునే నాథుడు కరువయ్యారన్నారు. వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించడం తోపాటు జనాభాసాల మధ్య ఉన్న రెడ్మిక్స్ సిమెంట్ కార్మాగారాన్ని తొలగించి అటు విద్యార్థుల ప్రాణాలు కాపాడడంతోపాటు ఇటు పరిసరాలు ఉన్న జనావాసాలకు అనారోగ్యం పాలు కాకుండా కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కాంగ్రెస్ శ్రేణులను శాంతింప చేశారు అనంతరం గ్రామీణ సీఏ సాయి రమణ హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా

# పేదల పార్టీగా సిపిఐకి చరిత్రాత్మక గుర్తింపు : కే. హరిచంద్ర

**గుండాల, డిసెంబర్ 26 ప్రభాతవార్త**



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. హరిచంద్ర మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సాధన కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొని, ప్రాణత్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. కార్మికులు–కర్షకులను ఒకే తాటిపైకి తెచ్చి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన చరిత్ర ఎర్రజెండాకే దక్కుతుందని పేర్కొన్నారు. "దున్నేవారికే భూమి" అనే నినాదంతో లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐకే చెందుతుందని తెలిపారు. ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, పేదల పక్షాన నిలబడే పార్టీగా సిపిఐ గుర్తింపు పొందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య పాల్గొన్నారు. అనంతారం, కొమ్మాయిపల్లి, సుద్దాల, మరిపడిగ,, షాపురం గ్రామాలలో సిపిఐ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఉప్పుల కొమురయ్య,కోర్న ఏసోఫ్, ఎస్. స్వామి, కన్నెబోయిన స్వామి,ఎస్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల,మేకలకు నట్టల మందు ఉచిత పంపిణీ

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



పశు వైద్య , పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గుండాల మండలంలోని గంగాపురం, మరిపడిగ, మసాన్‌పల్లి గ్రామాలలో గొర్రెల, మేకలకు నట్టల నివారణ మందును ఉచితంగా త్రాగిపించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 6,638 జీవాలకు మందు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు కాళీ మంజులఆంజనేయులు, గూడెపు కుమార్, పంగ జయసుధ సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్‌లు చంద్రగిరి వెంకటయ్య, చొప్పరి సోమన్న, పాలడుగు దేవా, గోపాల మిత్రులు గోవింద్, నరేష్, శ్రీను, శేఖర్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గొర్ల కాపరులు కూడా హాజరయ్యారు.ఈ కార్యక్రమం ద్వారా గొర్రెల,మేకల్లో వ్యాధులు నివారించడంతో పాటు, పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకుబ్ తెలిపారు.

# నూతన సర్పంచ్ కు ఘన సన్మానం

**నార్కట్పల్లి ప్రభాతవాసి డిసెంబర్ 26**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగము నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఘనవిజయం సాధించిన జేరిపోతుల భరత్ ను గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షులు పానుగల్ల అచ్చాల్ గౌడ్,మండల అధ్యక్షుడు కొప్పు శ్రవణ్ గౌడ్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. గీత కార్మికుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, ఐదవ వార్డు సభ్యులు మంద ఉమా గిరిప్రసాద్,నాలుగో వార్డ్ సభ్యులు అమనగంట ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమభావన సంఘ భవన నిర్మాణానికి సహకరించాలి

**హుజూర్ నగర్ రూరల్ ,డిసెంబర్ 26 ,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో సమభావన సంఘం భవన నిర్మాణానికి సహకరించాలని మండల సమైక్య అధ్యక్షురాలు పొదల కళ్యాణి కోరారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నికైన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీను, ఉప సర్పంచ్ కాల్వ వీరేశ్వరరావులను వివోఏ ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించి భవన నిర్మాణానికి సహకరించాలని సర్పంచ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో వి వోఏ లు రమాదేవి ,గిరిజ , సంఘ సభ్యులు వెలిశెట్టి సరోజిని, చీకూరి వెంకమ్మ, సురభి గురువమ్మ, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. డిసెంబర్ 26 ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగాలు సాధించిన వారికి ఘన సన్మానం

**ఇబ్రహీంపట్నం ప్రభాతవార్త :**

ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బద్దం గోపి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం గ్రామం నుంచి గ్రూప్ 2 గ్రూప్ 3 లో ఉద్యోగాలు సాధించిన ముగ్గురిని ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన పెంతల నరేష్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ లోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో సబ్ రిజిస్టర్ గా విధులను నిర్వర్తిస్తున్నాడు. అలాగే గ్రూప్ 3 లో ఉద్యోగం సాధించిన ఇట్టేడి ప్రశాంత్ రెడ్డి హైదరాబాదులోని పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం సాధించిన దిలారి విక్రం నిర్మల్ జిల్లా కుంటాల మండలం వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. వీరిని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువత ఇలాంటి ఉద్యోగాలు మరెన్నో మన గ్రామ యువకులు సాధించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఏలేటి చిన్నారెడ్డి, జెడి సుమన్, సుంకెం రాజశేఖర్, జింక శీను, ఒద్దే రాజు, రాకేష్, విపుల్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# గౌడ కుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** గౌడ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం గౌడ సంఘం అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని కాచిగూడ లో నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ గౌడ సమాజం అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే సమైక్యతే ప్రధాన బలం విద్య, ఉపాధి, రాజకీయ బాగస్వామ్యం ద్వారా సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గతంలో గౌడ సమాజం సాధించిన విజయాలను గుర్తు చేస్తూ నేటి యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని సమాజసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు వెనుకబడిన వర్గాల సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. గౌడ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ అనంతరం ఆదర్శ కిరణం అనే క్యాలెండర్ ను టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అలాగే మెట్ పల్లి పట్టణానికి చెందిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెట్లపల్లి ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదారి రాము గౌడ్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు, మేధావులు, యువత, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత కుమారుని పుట్టినరోజున 100 మందికి అన్నదానం

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 26**



ఇటీవలి ఒక ప్రమాదంలో మృతి చెందిన తమ కుమారుడు నల్లగొండ రిషిక్ పుట్టినరోజు సందర్భంగా అతని తల్లిదండ్రులు నల్లగొండ నాగరాజు స్వాతి పట్టణ కేంద్రంలో ప్రతిరోజు నిరుపేదలను సహాయంయులకు అన్నదానం చేస్తున్నటువంటి మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిరుపేదలకు, నిస్సహాయులకు, బాటసారులకు బిక్షాటన చేసేవారికి 100మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ నాగరాజు మాట్లాడుతూ తన కొడుకు ఇటీవల అకాల మరణం చెందినా కానీ తన కొడుకు కోరిక అనుసరిస్తూ నిరుపేదల ఆకలి తీర్చాలి అనుకున్నాం, అందుకే అన్నదానం జరిపిస్తున్నాం అన్నారు.మనం సంస్థ ద్వారా నిర్వాహకులు దైద నాగరాజు ప్రతిరోజు నిరుపేదలకూ 2పూటల అన్నం అందిచటం గొప్ప విషయం, తన కొడుకు పుట్టినరోజున ఇంతమంది ఆకలికీ మేలు చేయటం, లక్షలు సంపాదించినా ఈ సంతోషం దొరకదని అన్నారు. మా ముఖ్యమైన రోజులను ఇంతమంది నిరుపేదల మధ్య జరపటం అలవాటు గా మారింది అని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో బొంబాయ్ శ్రీను, వడ్డెగోని రామలింగం, నడింపల్లి వెంకన్న, పాలకూరి రమేష్,పసునూరి సంపత్, రేపాల భాస్కర్, బండారు రాంబాబు,గర్రె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఓసి సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 26** మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వరంగల్ జిల్లా కేంద్రంలో జనవరి 11 , 2026 తేదీన నిర్వహించే ఓసి సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ జేఏసీ నాయకులు ఓసి సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఓసి సింహ గర్జన జిల్లా గౌరవ అధ్యక్షుడు భూమిరెడ్డి మాట్లాడుతూ ఓసీల జనాభా ప్రాతిపదికన రావలసిన హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, ఓసీ ల్లో కూడా అనేకమంది నిరుపేదలు ఉన్నారని వివరించారు. జాతీయ మరియు రాష్ట్ర స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సంధ్య రెడ్డి వివిధ సంఘాలకు చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు ,సూరపనేని నాగేశ్వరరావు ,ఘనపనేని శ్రీనివాస్, తుమ్మ మల్లారెడ్డి ,మోహన్ రెడ్డి ,సూర్యనారాయణ శర్మ ,నూక ప్రభాకర్ బోలసాని గౌరీ శంకర్ , నాగేశ్వరరావు శర్మ ,బచ్చు సతీష్ ,కోనేరు నగేష్ చావా భాస్కర్, బచ్చు సత్యనారాయణ, వెల గందుల మాధవ్, సిరిపురం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.